జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


కృష్ణ | శనివారం 18 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 285 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# బలమైన వ్యూహంతో కమలం

- ప్రజా క్షేత్రంలో బలంగా లేకపోయినప్పటికీ అన్ని బలమైన ప్రాంతీయ పార్టీలతో కమలం పార్టీకి అవగాహన
- ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ అధికారంలోకి వచ్చినట్లే.
- ఎందుకంటే టీడీపీతో నేరుగా అలయన్స్‌లో ఉంటే పార్లమెంటు స్థానాలు, శాసనసభ స్థానాల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుంది
- అందుకే టీడీపీ, జనసేనతో అలయన్స్ ను బీజేపీ గత ఎన్నికలకు ముందు కుదుర్చుకుంది



**విజయవాడ**

బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో బలంగా ఉంది. ప్రజా క్షేత్రంలో బలంగా లేకపోయినప్పటికీ అన్ని బలమైన ప్రాంతీయ పార్టీలతో కమలం పార్టీకి అవగాహన ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ అధికారంలోకి వచ్చినట్లే. ఎందుకంటే టీడీపీతో నేరుగా అలయన్స్ లో ఉంటే పార్లమెంటు స్థానాలు, శాసనసభ స్థానాల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుంది. అందుకే టీడీపీ, జనసేనతో అలయన్స్ ను బీజేపీ గత ఎన్నికలకు ముందు కుదుర్చుకుంది. అదే తెలంగాణలో బీజేపీ బలంగా ఉండటంతో పాటు సెంటిమెంట్ కారణంతో ఆ కూటమి తెలంగాణలో ఏర్పాటు కాలేదు. మాజీ పార్లమెంటు సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కానీ, వైసీపీ కాని అధికారంలో - మిగతా3లో



## మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్

- మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర
- కేంద్రంపై రాహుల్ ధ్వజం
- అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం : రాహుల్
- ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు
- బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది



## పేద పిల్లలకు అండగా ‘బ్రెడ్’ సంస్థ

- విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ
- పాఠశాల విద్యార్థులే లైబ్రేరియన్లు
- ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ‘బ్రెడ్’ సంస్థ
- పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడమే లక్ష్యంగా అడుగులు

## అన్ని నౌకలకు అనుమతి



- గుడ్‌న్యూస్.. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచిన ఇరాన్..
- ఇకపై అందరికీ అందుబాటులో హోర్ముజ్ జలసంధి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- పది రోజులపాటు కాల్పుల విరమణ కొనసాగనుంది.



## షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం

- కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతానికి భారత్ ప్రయత్నిస్తోందని వెల్లడి
- ఇజ్రాయెల్- లెబనాన్ కాల్పుల విరమణకు భారత్ అధికారిక మద్దతు
- "ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా బంగ్లాదేశ్ అభ్యర్థనను పరిశీలిస్తున్నాం

## నాలుగు రోజులు భీమవరంలో “హాట్ ఎయిర్ బెలూన్” ఫెస్టివల్

- భీమవరం డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో హాట్ ఎయిర్ బెలూన్ రైడ్
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగరాణి
- ఈ బెలూన్‌లో 200 అడుగుల ఎత్తు వరకు ప్రయాణం




**అమరావతి**

రైడ్ రియోర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన అడ్వాన్ టిక్స్ సంస్థ సమన్వయంతో భీమవరం డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌ను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని బెలూన్ రైడ్‌ను ప్రారంభించారు. అభివృద్ధి చెందిన దేశాలు, ప్రముఖ నగరాల్లో మాత్రమే కనిపించే హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ఇప్పుడు భీమవరంలో అందుబాటులోకి రావడం ఎంతో - మిగతా3లో



## డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

- మోదీ సర్కార్‌కు విపక్షాలు డిమాండ్
- నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై భగ్గుమన్న ప్రతిపక్ష పార్టీలు
- ఆ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విపక్షాలు
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్, ఆర్‌జేడీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ ఫైర్

## దేశ భవిష్యత్తును నిర్ణయించే ‘జనగణన’లో ప్రజలంతా పాల్గొనాలి

- డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న చారిత్రక అడుగు
- ఖచ్చితమైన సమాచారం అభివృద్ధికి ప్రాణవాయువు
- ఎన్యుమరేటర్లకు సహకరించి, వాస్తవ సమాచారం అందించాలి
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్



**అమరావతి**

దేశ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న ఒక చారిత్రక అడుగు అని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ అభివర్ణించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమైన ‘జాతీయ జనగణన-2027’లో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన సమాచారమే అభివృద్ధికి ప్రాణవాయువు వంటిదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు రూపొందాలన్నా క్షేత్రస్థాయి గణాంకాలు అత్యంత కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని లింగ నిష్పత్తి, అక్షరాస్యత వంటి సామాజిక అంశాలను విశ్లేషించడానికి ఈ డేటా పునాదిగా నిలుస్తుందని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘సెల్ఫ్-ఎన్యుమరేషన్’ సదుపాయాన్ని వినియోగించుకుంటూ, గవర్నర్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ అత్యంత సులభంగా, పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా పౌరులు తమ బాధ్యతను వేగంగా పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. ‘వికసిత భారత్ - వికసిత ఆంధ్రప్రదేశ్’ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. వివరాల సేకరణ కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి - మిగతా3లో



## ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు

- 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్న అమిత్ షా
- ఒక ఎంపీ లక్షల మంది ప్రజల సమస్యలను ఎలా వినగలరన్న హోం మంత్రి

# మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్

ప్రభుత్వం ఇప్పుడు పెట్టేది అసలు మహిళా బిల్లే కాదని, 2023లోనే అది ఆమోదం పొందిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరమే లేదని చెప్పారు. మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాత మహిళా బిల్లును రద్దుచేసి కొత్త బిల్లు తీసుకురావాలని కేంద్రానికి సవాల్ విసిరారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మద్దతు ఇస్తుందని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఆ వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. కేవలం అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే ప్రధాని మోదీ ఈ రాజకీయ వ్యూహాన్ని పన్నారని ఆయన విమర్శించారు. బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాన్ని 'గెర్రీమాండరింగ్'గా రాహుల్ అభివర్ణించారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ ఈ కుట్రకు తెర తీసిందని, నియోజకవర్గాల పటాలను మార్చడం ద్వారా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించాలని మోదీ చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లే ఈ పార్లమెంటు సెషన్ అజెండా అయితే, తాము ఏమాత్రం సంకోచించకుండా ఈ క్షణంలోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదాన్ని పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు విషయంలో కేంద్ర సర్కారుకు సహకరించేందుకు మేం రెడీ. కానీ ఇప్పుడు కేంద్ర సర్కారు తేవాలని చూస్తున్నది మహిళా కోటా బిల్లులా కనిపించడం లేదని రాహుల్ విమర్శించారు. దానితో డీలిమిటేషన్‌కు లింకులు పెడుతున్నారని మండిపడ్డారు. భారతదేశ జాతీయ ఆలోచనా విధానంలో మహిళలు ఒక చోదక శక్తి అని ఆయన అన్నారు. మనమంతా మహిళల జీవితాల ద్వారా ఎంతో ప్రభావితులం అయ్యామని, ఎన్నో విషయాలను నేర్చుకున్నామన్నారు.

కానీ కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, జనాభా గణనలతో మహిళా కోటాకు ముడిపెట్టడం సరికాదన్నారు. మహిళా కోటా అమలుకు డీలిమిటేషన్‌తో అసలు సంబంధమే లేదని, దీన్ని వెంటనే అమల్లోకి తేవచ్చని రాహుల్ తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడం అనేది దేశ వ్యతిరేక చర్య కంటే తక్కువేం కాదన్నారు. కులగణన డేటాను విస్మరించడం ద్వారా ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను కేంద్రం దోచుకుంటోందని ('హిస్సా చోరీ') ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు**



ప్రధాని మోదీని ఇంద్రజాలికుడితో పోలుస్తూ, ఆయన మ్యాజిక్ ట్రిక్స్ ఇప్పుడు పని చేయడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంద్రజాలికుడు ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారు అని ఆయన విమర్శించారు. బాలాకోట్ స్ట్రైక్స్, నోట్ల రద్దు వంటివి గతంలో ప్రధాని చూపిన మ్యాజిక్ ట్రిక్స్ అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని మోదీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. దేశ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే మహిళా రిజర్వేషన్ల ముసుగులో నియోజకవర్గాల పెంపు చేపట్టి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోందన్నారు. నిజమైన శక్తి ఎప్పుడూ చీకటిలోనే దాగి ఉంటుంది, అది బయటకు కనిపించదని ఒక కథ రూపంలో ఇంద్రజాలికుడి ఉదాహరణను రాహుల్ వివరించారు.

**ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం సరికాదు : రిజిజు**

ఇక రాహుల్ గాంధీ ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి పదాలు అసభ్యకరమైన పదజాలం కిందకు వస్తాయన్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని, సభలో గౌరవప్రదమైన భాషను వాడాలని హెచ్చరించారు. చర్చలోని అంశానికి లోబడి మాట్లాడాలని సూచించారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, సభ గందరగోళంగా మారింది.

**16 ఇప్పుడొక చిక్కుముడిలా మారింది**

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమైన తేదీలోని 16 అనే అంకె ఇప్పుడొక చిక్కుముడిలా మారిందని రాహుల్ అన్నారు. ఈ తేదీ వెనుక ఒక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ తన ఫోన్‌ను చూసుకుంటూ 16వ తేదీ కోసం ఎదురుచూడండి, ఆ నంబర్ 16లోనే ఈ చిక్కుముడికి సమాధానం ఉందని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 16న ప్రభుత్వం హడావుడిగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వెనుక ఒక రకమైన భయం కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల మ్యాప్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ 16వ తేదీని ఎంచుకున్నారని రాహుల్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగం శక్తి హీనంగా సాగిందని చెబుతూ, ఈ మొత్తం వ్యవహారమంతా "16" అనే అంకె చుట్టూ తిరుగుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

**కుల గణనను బేఖాతరు చేసే యత్నం**

'ఓబీసీలకు అధికారం, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలనే ఆలోచనే మోదీ సర్కారుకు లేదు. వాళ్ల అజెండా కూడా అదే. రాబోయే 15 సంవత్సరాల పాటు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి కుల గణనతో ఎలాంటి సంబంధం లేకుండా చేసేందుకు కేంద్రం యత్నిస్తోంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రాతినిధ్యాన్ని లాక్కోవాలని బీజేపీ భావిస్తోంది. అలా జరగకుండా మేం అడ్డుకుంటాం. ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ప్రభుత్వం టచ్ చేయకుండా మేం చూస్తాం' అని రాహుల్ తెలిపారు.

**ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి తెలుసు**

'యావత్ విపక్షాలు కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాన్ని ఓడిస్తాయి. డీలిమిటేషన్‌తో లింకు కలిగిన మహిళా కోటా బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి బాగా తెలుసు. అయినప్పటికీ దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను (నియోజకవర్గాల స్వరూపాన్ని) మార్చేందుకు ఆ పార్టీ సిద్ధమైంది. ఇక ఇదే సమయంలో తనను తాను మహిళా పక్షపాతిగా చూపించుకోవాలని మోదీ భావిస్తున్నారు. బీజేపీ వాళ్లు తామే భారత ప్రజలం, తామే భారత సైనికులం అని భావిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే, వాళ్లు అవేవీ కాదు. అందుకే భారత ప్రజలు, సైనికుల మాటున నిలిచి వ్యాఖ్యలు చేయడాన్ని బీజేపీ వాళ్లు ఆపాలి' అని రాహుల్ చెప్పారు.

**లోక్‌సభలో వాగ్వాదం**

శుక్రవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా తీవ్ర గందరగోళం ఏర్పడింది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని, కుల గణనను వెంటనే చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా కోటా బిల్లు మహిళల సాధికారత కోసం కాదని, కుల గణనను పక్కదారి పట్టించేందుకే దీన్ని తెరపైకి తెచ్చిందని ఆయన మండిపడ్డారు. దీనిపై అధికార పక్షం తీవ్రంగా స్పందించడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది. బీజేపీ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకు చిన్న రాష్ట్రాలు, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర చేస్తోందని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.

# షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అధికారిక అభ్యర్థనపై భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై చట్టపరమైన, న్యాయ మార్గాల ద్వారా సమీక్షిస్తున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాలో నెలకొన్న అనేక నాటకీయ రాజకీయ మార్పుల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వంతో తన భాగస్వామ్యాన్ని స్థిరీకరణకు భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా బంగ్లాదేశ్ అభ్యర్థనను పరిశీలిస్తున్నాం. ఈ విషయంపై సంబంధిత వర్గాలు అన్నింటితో నిర్మాణాత్మకంగా చర్చలు కొనసాగిస్తాము. అన్ని పరిణామాలను మేము చాలా నిశితంగా గమనిస్తున్నాం. కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే భారత్? ఆకాంక్షను విదేశాంగ మంత్రి ఇప్పటికే చెప్పారు. వాణిజ్యం, ఇంధనం, ప్రాంతీయ భద్రత రంగాల్లో సహకారం కోసం కొత్త ప్రతిపాదనలను అన్వేషించడానికి అధికారిక మార్గాలను ఉపయోగించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇరు దేశాల దృక్పథాలను ఏకీకృతం చేయడానికి త్వరలోనే అధికారిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. అటు హసీనా అప్పగింతపై ప్రతిష్టంభన ఉన్నప్పటికీ భాగస్వామ్యం పటిష్టంగా కొనసాగుతుంది." 2024 జూలైలో విద్యార్థుల నేతృత్వంలోని తిరుగుబాటుతో అప్పటి బంగ్లాదేశ్? ప్రధాని



షేక్ హసీనా దేశం వదిలి వచ్చి భారత్?లోనే ఉంటున్నారు. అయితే, స్వదేశంలో చేపట్టిన విచారణను ఎదుర్కొనేందుకు హసీనాను తిరిగి అప్పగించాలని భారత్?ను బంగ్లాదేశ్? కోరింది. 2025లోనే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలంటూ తమకు లేఖ అందినట్లు భారత్? అంగీకరించింది. అయితే ఈ అభ్యర్థనను ప్రస్తుతం చట్టాల ప్రకారం సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ ప్రక్రియ అంతర్గత చట్టపరమైన నిబంధనలకు లోబడి ఉంటుందని జైశ్వాల్ స్పష్టం చేశారు.

**తారిఖ్ రెహ్మాన్ పార్టీ విజయంతో భారత్–బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలపై మళ్లీ ఆశలు**

గతంలో మాజీ ప్రధాని షేక్ హసీనా హయాంలో బంగ్లాదేశ్‌కు భారత్‌తో చాలా మంచి సంబంధాలు ఉండేవి. కానీ, అక్కడి విద్యార్థుల తిరుగుబాటుతో ఆమె అధికారం కోల్పోయింది. అనంతరం మహ్మమద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక సర్కార్‌తో భారత్– బంగ్లాదేశ్?ల మధ్య సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. అయితే, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తారిఖ్? రెహ్మాన్? నేతృత్వంలోని పార్టీ విజయం సాధించడంతో భారత్– బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలపై మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి.

**ఇజ్రాయెల్– లెబనాన్ కాల్పుల విరమణకు భారత్? అధికారిక మద్దతు**

ఇదిలా ఉండగా ఇజ్రాయెల్– లెబనాన్‌ల మధ్య ఇటీవల అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణకు భారత్? అధికారిక మద్దతు ప్రకటించింది. ప్రాంతీయ స్థిరత్వాన్ని లక్ష్యంగా చేసుకునే అన్ని ప్రయత్నాలకు తాము మద్దతిస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. శాంతి దిశగా వేసే ప్రతి అడుగును భారతదేశం స్వాగతిస్తుందని వీజూా ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వ్యాఖ్యానించారు. అటు ఇరాన్– అమెరికాల మధ్య శాంతి ప్రక్రియలో పాకిస్థాన్ ప్రమేయం గురించి ప్రశ్నించగా, ఈ పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని పేర్కొన్నారు. "పశ్చిమాసియా యుద్ధంలోని అన్ని పరిణామాలను మేము నిశితంగా గమనిస్తున్నాము" అని జైశ్వాల్ అన్నారు. లెబనాన్–ఇజ్రాయెల్‌ల మధ్య 10 రోజుల కాల్పుల విరమణ గురువారం నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇరు దేశాల నాయకత్వాల మధ్య తొలి సమావేశాన్ని సులభతరం చేసేందుకు తాను ప్రయత్నిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన తరుణంలో కాల్పుల విరమణ జరిగింది.

# అన్ని నౌకలకు అనుమతి

ప్రపంచానికి ఇది గుడ్‌న్యూస్. అందరూ ఎప్పుడెప్పుడు ఓపెన్ అవుతుందా అని ఎదురుచూసిన హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఈ మేరకు సోషల్ మీడియాలో దీనిపై శుక్రవారం ఒక ప్రకటన చేశారు. ఇకపై హార్ముజ్ జలసంధి అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇటీవలే అమెరికా–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య గురువారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. పది రోజులపాటు కాల్పుల విరమణ కొనసాగనుంది. ఈ నేపథ్యంలోనే హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నంత కాలం జలసంధి తెరిచి ఉంచే అవకాశం ఉంది. "లెబనాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమలు నేపథ్యంలో హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నాం. ఈ ఒప్పందం అమలులో ఉన్నంతకాలం హార్ముజ్‌ను అందరికీ అందుబాటులోకి తెస్తున్నాం. అన్ని రకాల వాణిజ్య నౌకల్ని అనుమతిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే అన్ని పోర్టులకు సమాచారం అందించాం.



సంబంధిత రూట్ల గురించి కూడా తెలియజేశాం" అని అరాగ్చీ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. హార్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ అంగీకరించిందని తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఇరాన్ ఈ నిర్ణయానికి తీసుకోవడానికి లెబనాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందమే కారణం. దీనికి కూడా ట్రంప్ తనవంతు ప్రయత్నం చేశారు. అంతేకాదు.. ఇరు దేశాల అధ్యక్షుల్ని చర్చలు జరిపేందుకు ఒప్పిస్తానని ట్రంప్ అన్నారు. హార్ముజ్ జలసంధి అందుబాటులోకి వస్తే ప్రపంచంలోని అనేక దేశాల చమురు కష్టాలు తీరుతాయి. అంతేకాదు.. ఆహారం, ఎరువులు, ఔషధాలు వంటివి కూడా అందుబాటులోకి వస్తాయి. మరోవైపు ఇరాన్ చేసిన ఈ ప్రకటనతో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.

## ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు



ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి సభ్యులు వ్యతిరేకించారని ఆరోపించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు విపక్ష కూటమి వ్యతిరేకమని విమర్శించారు. నారీమణులకు మేలు చేసే బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించారు. మహిళా సాధికారత దిశగా చేసే పనులకు ఎందుకు మద్దతివ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేసేలా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. ఒక ఎంపీ లక్షల మంది ప్రజల సమస్యలను ఎలా వినగలరని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుదలను కూడా విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానమిచ్చారు.

## డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి



డీలిమిటేషన్ బిల్లును విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను మార్చకుండా, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అలాగే నియోజకవర్గాలను పునర్విభజన బిల్లు కుట్రతో నిండి ఉందని ఆరోపిస్తున్నాయి. దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు స్పందించాయి.

**ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటున్నారు**
**కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్**

ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల (543) సంఖ్యను మార్చకుండానే, 2023లో తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. అలా చేస్తే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతిపక్షాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్ల పేరిట మోదీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటుందని, దాన్ని తాము అనుమతించబోమన్నారు. "2023 నాటి మహిళా రిజర్వేషన్ల చట్టం నోటిఫికేషన్ నిన్న (గురువారం) రాత్రి వెలువడింది. మోదీ సర్కార్ మహిళా సాధికారత గురించి మాట్లాడుతోంది. ప్రధాని మోదీ నాటకాన్ని మేము చూశాము. 2023 నాటి చట్టాన్ని గురువారం రాత్రి నోటిఫై చేశారు. వారికి నిజాయితీ ఉంటే చట్టం అమలులో ఈ జాప్యం ఎందుకు?. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రమే జాప్యం చేసింది" అని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

**రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కుట్ర : తేజస్వీ యాదవ్**

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లును చాలా చాకచక్యంగా మోదీ సర్కార్ తీసుకొచ్చిందని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. అంతేకాకుండా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. "మహిళా రిజర్వేషన్ల బిల్లులో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని చాలా తెలివిగా చేర్చారు. ఈ రెండూ పూర్తిగా వేర్వేరు అంశాలు. మహిళా రిజర్వేషన్ బిల్లు గతంలోనే ఆమోదం పొందింది. ఆ సమయంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలని మేము డిమాండ్ చేశాం. కానీ అది జరగలేదు. మహిళా రిజర్వేషన్ అంశాన్ని కేవలం ప్రచార ఆర్భాటం కోసమే మోదీ ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోంది. అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయి. అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం." అని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ తెలిపారు.

**ఈ బిల్లు భారీ కుట్రతో నిండి ఉంది : తమిళనాడు సీఎం స్టాలిన్**

లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని, అధికారాన్ని తగ్గించేందుకు డీలిమిటేషన్ బిల్లు 2026ను తీసుకొచ్చారని, ఇందులో భారీ కుట్ర ఉందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఈ డీలిమిటేషన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలో పూర్తి మోసం తప్ప మరేమీ లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్ ద్వారా భారతీయ జనతా పార్టీ తమకు నచ్చిన రీతిలో నియోజకవర్గాలను పునర్విభజన చేసుకునేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోందని ఆరోపించారు. ఈ నల్ల చట్టం ఒక పెద్ద కుట్రతో నిండి ఉందని మండిపడ్డారు. తమ ఆవేదనను లెక్కచేయకుండా అహంకారంతో డీలిమిటేషన్ చేస్తే తమిళనాడులో కేంద్రం తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్టాలిన్ హెచ్చరించారు.

**ఎన్‌డీఏ సర్కార్ అత్యంత నిజాయితీ లేనిది**
**ఎస్పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్**

మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రను చెరిపేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు యత్నిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. 2023లో ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడే దానికి ఏకగ్రీవ మద్దతు లభించిందని గుర్తు చేసుకున్నారు. అలాగే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైనది, నిజాయితీ లేనిదని మండిపడ్డారు.

**సీట్లు పెరుగుతాయ్– ఎవరూ నష్టపోరు : బీజేపీ నేత అన్నామలై**

డీలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడులో ఎంపీ సీట్ల సంఖ్య 39 నుంచి 59కు పెరుగుతుందని బీజేపీ నేత అన్నామలై స్పష్టం చేశారు. అంటే తమిళనాడులో 50 శాతం ఎంపీ స్థానాలు పెరుగుతాయన్నారు. ఈ బిల్లు అమలు తర్వాత కూడా లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం వాటా 21.9 శాతంగానే ఉంటుందని, అందులో ఎటువంటి మార్పు ఉండదన్నారు. ఈ బిల్లు ద్వారా ఏ రాష్ట్రం ఎంపీ సీట్లలో కోత పడదని, ఎవరూ నష్టపోరని వెల్లడించారు. మదురైలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ మేరకు అన్నామలై వ్యాఖ్యానించారు.

# పేద పిల్లలకు అండగా 'బ్రెడ్' సంస్థ



పాఠశాల విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా బయటి ప్రపంచంపై అవగాహనను కల్పించే ఉద్దేశంతో, వారిలో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తోంది బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్?మెంట్ సొసైటీ సంస్థ. విద్యార్థులు పుస్తకాలను కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి పేద విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందిస్తోంది. 1989లో స్థాపించిన ఈ సంస్థ తెలుగు రాష్ట్రాల్లోని వేల పాఠశాలల్లో బాలల గ్రంథాలయాలను నిర్వహిస్తూ విజ్ఞానవ్యాప్తికి కృషిచేస్తోంది.

నేపథ్యం: బ్రెడ్ సంస్థ మొదటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడినటువంటి విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడమే లక్ష్యంగా పనిచేసింది. అదే విధంగా 2009 నుంచి బాలల గ్రంథాలయ స్థాపనకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 2,000 గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్?లో 1184, తెలంగాణలో 816 గ్రంథాలయాలు ఏర్పాటు కాగా,అందులో ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 152 ఉన్నాయి. ఒక్కొక్క గ్రంథాలయం ఏర్పాటుకు ప్రస్తుతం రూ.35,000 చొప్పున వ్యయం చేస్తుండగా ఇప్పటి వరకు మొత్తం రూ.4 కోట్లను ఖర్చు చేశారు. ఈ గ్రంథాలయాల ఏర్పాటు వెనుక ఎంతో మంది దాతల సహకారం మరవలేనిది. దాదాపు 1000 మందికి పైగా దాతలు ఆర్థిక సాయం అందించారు. ఇందులో మొత్తం రూ. 1.25 కోట్లు వితరణ చేసి ఉప్పల కాంతారావు, రజని దంపతుల సంస్థకు సహాయంగా నిలిచారు. అదే విధంగా తెలంగాణకు చెందినటువంటి డాక్టర్ అశోక్ కాచె రూ.75 లక్షలు అందించారని బ్రెడ్ సంస్థ ఉపాధ్యక్షుడు మేకా విజయసాయి తెలిపారు. ఇందులో ప్రధానంగా బ్రెడ్ సంస్థ ప్రతి పాఠశాలకు ప్రారంభంలో దాదాపు 650 వైవిధ్యమైన పుస్తకాలను అందిస్తోంది. 2018-19 నుంచి ఏటా కొత్తగా 40 పుస్తకాలను పంపుతోంది. పిల్లలను ఆకర్షించే విధంగా రంగుల బొమ్మలతో కూడినటువంటి పుస్తకాలను బీరువాల్లో భద్రపరుస్తారు. ఇందులో 5 రిజిస్టర్లు, పుస్తకాలకు సంబంధించిన జాబితాను సంస్థే సమకూరుస్తుంది.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా వాలంటరీ స్టూడెంట్ లైబ్రేరియన్ విధానాన్ని బ్రెడ్ ప్రవేశపెట్టింది. ఇందులో ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి, వీరికి పుస్తకాల పంపిణీ, సేకరణ బాధ్యతలను అప్పగిస్తారు. కనీసం 10 పుస్తకాలను చదువుకుని మంచి సమీక్షలను రాసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల సిఫార్సుతో బహుమతులు, ధ్రువపత్రాలను అందిస్తారు. అంతేకాకుండా టాటా ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు నిర్వహించిన పలు సర్వేల ప్రకారం ఈ పుస్తకాలను విద్యార్థులే కాకుండా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చదువుతున్నట్లు గుర్తించారు. దీనివల్ల కుటుంబాల్లో సాన్నిహిత్యమనేది పెరగడమే కాకుండా పిల్లల్లో లేఖన సామర్థ్యం, సంభాషణా చాతుర్యం మెరుగుపడుతున్నాయి. బ్రెడ్ సంస్థలోని సభ్యులు ఏ విధమైన జీతభత్యాలను తీసుకోకుండా తమ సొంత ఖర్చులతో సేవలందిస్తుండటం మరో విశేషం.

# బలమైన వ్యూహంతో కమలం

-మొదటిపేజీ తరువాయి

ఉంటే అది బీజేపీ కూడా అధికారంలో ఉన్నట్లే లెక్క అనుకోవాలి అన్న మాట అక్షర సత్యం. ఏపీలో బీజేపీకి ప్రత్యర్థిపార్టీ అనేది లేదు. ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు లేదు. రాష్ట్ర విభజన కారణంగా ఏపీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రజలు దూరం పెడుతున్నారు. అది బీజేపీకి వరంగా మారింది. అందుకే ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ పెద్దగా రాజకీయంగా ఇబ్బంది ఉండదన్నది వాస్తవం. అందుకే ఏపీలో పార్టీని బలోపేతం చేయడంపై కూడా పెద్దగా నేతలు ఫోకస్ పెట్టడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి.బీజేపీ కేంద్ర నాయకత్వానికి ఏపీ ఒక్కటే ముఖ్యం కాదు. దేశంలో అన్ని రాష్ట్రాలు ముఖ్యం. ప్రధానంగా తాము బలంగా ఉన్న రాష్ట్రాల్లో మరింత బలపడాలంటే అక్కడ ఎక్కువ నిధులు కేటాయించాలి. అలాగే ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులు ఇవ్వాలి. అప్పుడే అక్కడ మరింత బలోపేతం అవుతామన్నది బీజేపీ ఆలోచన. బీజేపీకే కాదు.. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ నాయకత్వం ఆ విధంగానే ఆలోచిస్తుంది. బీజేపీ తప్పిదం ఇందులో ఏమాత్రం లేదు. బీజేపీ 2029 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేసుకునే దిశగా ప్రయత్నాలు ప్రారంభించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే తమకు ఉత్తరాదిన ఉన్న బలం సరిపోతుంది. అలాగని ఉత్తరాదితో సరిపెట్టుకోకుండా.. దక్షిణాదిన కూడా ప్రాంతీయ పార్టీలను బలహీన పర్చి, తాను బలపడేందుకు ప్రయత్నిస్తుందన్నది విశ్లేషకుల అంచనా. అందుకే బీజేపీకి ఎటు చూసినా ఏపీ విషయంలో లక్కు ఉన్నట్లే కనిపిస్తుంది.



**ఫ్యాన్ పై విమర్శల వెల్లువ**

ఏపీ లో రాజకీయ పార్టీలు అన్నీ ఒక తాను ముక్కలే. టీడీపీ ఎటూ ఎన్డీఏ భాగస్వామి. అందుకే దానిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. పార్లమెంటు లో ఏ బిల్లు పెట్టినప్పటికీ టీడీపీ ఖచ్చితంగా మద్దతు తెలపాల్సిందే. కానీ వైసీపీ ఏపీలో ప్రతిపక్షంలో ఉంది. ఒక రకంగా చెప్పాలంటే గత ఎన్నికల్లో బీజేపీ కూటమిని ఎదుర్కొని అది 11 స్థానాలకు పరిమితమయింది. అలాంటి వైసీపీ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే ప్రతి బిల్లుకు ఆమోదం తెలుపుతూ.. తలాడిస్తూ ఉండటం.. బీజేపీకి అండగా నిలుస్తుంది. ఇది రాజకీయంగా వైసీపీకి కొంత నష్టం చేకూరుస్తుందన్నది అందరి వాదన. పొరుగున ఉన్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పార్టీలను చూసి అయినా నేర్చుకోండంటూ హితవు చెబుతున్నారు.డీ లిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తెలిసినా తలాడించే పార్టీని ఏపీ ప్రజలు ఎందుకు విశ్వసించాలన్న ప్రశ్న సోషల్ మీడియాలో ఎదురవుతుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏ మాత్రం ఆదుకోవడం లేదు. పోలవరం ప్రాజెక్టుకు మినహా.. రాజధాని నిర్మాణానికి కూడా కనీసం నిధులను కూడా ప్రత్యేకంగా కేటాయించలేదు. అలాగే పునర్విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. అలాంటి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవడంపై జగన్ పార్టీ నిసోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. బీజేపీకి బీ టీంగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన జగన్ కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ నేతల వాదన మరోలా ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అధినేతను పదహారు నెలల పాటు జైలులో ఉంచిందని, రాష్ట్ర విభజనకు కారణమయిన కాంగ్రెస్ తో తాము ఎలా చేతులు కలుపుతామని ప్రశ్నిస్తున్నారు. అయితే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లకు పైగా అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం ఫ్యాన్ పార్టీ పాకులుండుతుందని, అందుకే ఇలా వ్యవహరిస్తుందని సోషల్ మీడియాలో వైసీపీని విమర్శిస్తున్నారు.

# స్టీల్, సిమెంట్, కంకర లేకుండా ఇళ్లు

**విజయవాడ :** ఇల్లు నిర్మించాలంటే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక వంటివి అవసరం. కానీ ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులలో ఇల్లు నిర్మించారు ఆర్కిటెక్ట్ కరుణాకర్ రెడ్డి. మూడున్నర వ్యవధిలోనే పాత పద్ధతిలో మోడ్రన్ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు. ఈ విధానంలో సహజ వనరుల వినియోగం 70 శాతం తగ్గుతుందని చెప్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని ఉపయోగించి, ఇలాంటి పర్యావరణహిత ఇల్లు కట్టినట్లు తెలిపారు.ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పెద్దల సామెత. ఇళ్లు కట్టాలన్నా, పెళ్లి చేయాలన్నా బోలెడు తతంగం ఉంటుందనేది దాని ఉద్దేశం. పెళ్లి సంగతి పక్కనబెడితే.. ఇల్లు కట్టాలంటే మాత్రం చాలా కావాల్సి ఉంటుంది. మనం కోరుకున్న రీతిలో, మనకు నచ్చిన విధంగా, పర్యావరణహితంగా ఇల్లు కట్టడమంటే చిన్నపాటి యజ్ఞం చేసినట్టే. ఇక ఇల్లు కట్టాలంటే ఇసుక, సిమెంట్, కంకర, స్టీల్ వంటి నిర్మాణ సామాగ్రి, వాటికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంటుంది. అయితే ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులు ఉపయోగించి అధునాతనమైన , అందమైన పర్యావరణహిత ఇల్లు కట్టొచ్చని చెప్తున్నారు కరుణాకర్ రెడ్డి అనే ఆర్కిటెక్ట్. ఈ విధానంలో ఆయన ఇల్లు నిర్మించారు. స్కాట్లాండ్‌లో తన చదువు పూర్తి చేసిన కరుణాకర్ రెడ్డి.. పర్యావరణ అనుకూల ఇళ్లను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో.. కంకర,



సిమెంట్, స్టీల్, ఇసుక వంటివి ఏవీ అవసరం లేకుండానే అందమైన పర్యావరణహిత ఇళ్లను నిర్మించవచ్చని నిరూపిస్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టికి డంగు కలిపి.. ఈ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు కరుణాకర్ రెడ్డి. మరోవైపు పాతకాలంలో భవనాలు ఎలా నిర్మించేవారో అలాంటి విధానాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలా సంప్రదాయ పద్ధతిలో ఎకో ఫ్రెండ్లీ ఇళ్లు నిర్మిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు.సాధారణంగా ఇళ్లు కట్టే విధానంలో ప్లాస్టింగ్ చేస్తుంటారని.. దీని వలన వేడి ఉత్పత్తి కావటమే కాకుండా, కార్బన్ డై యాక్సైడ్ విడుదల అవుతుందని ఈయన చెప్తున్నారు. అలాగే ఇసుక, ఇటుక, కంకర వంటివి కావాల్సి వస్తుందని.. దీంతో వనరులు తగ్గిపోతున్నాయన్నారు. ఇలాంటివి పెద్దగా అవసరం లేకుండానే మనకు ఉన్న స్థలంలోని మట్టిని ఉపయోగించి, మన చుట్టూ ఉన్న వాటితోనే ఇల్లు కట్టినట్లు చెప్తున్నారు. పాతకాలం నాటి విధానాన్ని రీడిజైన్ చేసి మూడున్నర నెలలో ఇల్లు కట్టినట్లు తెలిపారు.మరోవైపు ఈ విధానంలో ఇల్లు కట్టాలంటే ముందుగా ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని, నేల స్వభావాన్ని పరీక్షిస్తారు. ఆ తర్వాత ఆ ఇంటిని రాయితో కట్టాలా లేక పూర్తిగా మట్టిగోడలు సరిపోతాయా అనేది నిర్ణయిస్తారు. ఇంటిని కట్టే స్థలంలోని నేల స్వభావాన్ని అనుసరించి, రాతితో కట్టాలా, పూర్తిగా మట్టిగోడలు నిర్మించాలా, ఎంత ఎత్తులో గోడలు కట్టాలనే విషయాలను డిజైన్ చేసుకుంటామని కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. ఇంటి రూఫ్ నిర్మాణం విషయానికి వస్తే పాతకాలంలో మాదిరిగా దూలాలను ఏర్పాటు చేసి.. దానిపై డంగుతో కలిసి స్లాబ్ వేస్తామంటున్నారు. ఈ విధానంలో ఇల్లు కట్టడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని 70 శాతం వరకూ తగ్గించవచ్చంటున్నారు.ఈ విధానంలో సిమెంట్, ఇనుము బదులుగా సున్నం, మట్టి, కలప వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలను ఉపయోగిస్తారు. దీంతో ఈ ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉంటాయని.. మట్టి గోడలు సహజసిద్ధంగా వెంటిలేషన్ అందిస్తాయని అంటున్నారు.

## దేశ భవిష్యత్తును నిర్ణయించే 'జనగణన'లో ప్రజలంతా పాల్గొనాలి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఏ ఒక్క వర్గం కూడా అభివృద్ధి ఫలాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో జరుగుతున్న ఈ బృహత్తర కార్యాన్ని విజయవంతం చేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ కోరారు.

**34 అంశాలను స్వయంగా నమోదు**

జాతీయ జనగణన 2027లో భాగంగా తొలిసారి డిజిటల్ స్వీయ గణన విధానం ప్రారంభమైందని, దీని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజలు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ఇంటి వివరాలు, సౌకర్యాలు వంటి 34 అంశాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 30 వరకు జరిగే ఈ ప్రక్రియలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ వల్ల ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని వీలైన సమయంలో, ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ ద్వారా వివరాలను త్వరగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు దొర్లే అవకాశం ఉండదని పేర్లు, వయసు, వృత్తి వంటి అంశాల్లో ఖచ్చితత్వం ఉంటుందన్నారు. వ్యక్తిగత వివరాలను నేరుగా ప్రభుత్వ పోర్టల్‌లో భద్రపరచవచ్చని, మధ్యవర్తుల ప్రమేయం ఉండదు కాబట్టి సమాచారం సురక్షితంగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత, ఎన్యుమరేటర్ భౌతికంగా ఇంటికి వచ్చినప్పుడు కేవలం ఆ డేటాను ధ్రువీకరిస్తే సరిపోతుందని దీనివల్ల ప్రక్రియ చాలా వేగంగా పూర్తవుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి.లక్ష్మీశ తెలిపారు.

**క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన**

జనగణన-2027లో భాగంగా మొదటిదశ కింద నిన్న(గురువారం) నుంచి ఇళ్ల లెక్కింపు, వాటిలో వసతుల గణన ప్రారంభం అయ్యింది. ఈసారి డిజిటల్‌గా నిర్వహిస్తుండటంతో పాటు, స్వీయగణన సదుపాయం కల్పించారు. ఏప్రిల్ నుంచి ఈనెల 30 వరకు 15 రోజులపాటు స్వీయగణనకు అవకాశం ఉంటుంది. తర్వాత మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన చేపట్టనున్నట్లు ఏపీ జనగణన అధికారి జె. నివాస్ స్పష్టం చేశారు. స్వీయగణనలో ప్రజలు పోర్టల్ ద్వారా తమ మొబైల్ నంబరుతో లాగిన్ అయి, గృహాన్ని జియో-ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయొచ్చు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక స్వీయగణన ఐడీ జనరేట్ అవుతుంది. దానిని తర్వాత పరిశీలనకు వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేసి, ధ్రువీకరించుకోవాలి. స్వీయగణన ఐచ్ఛికమే. అక్కడ నమోదు చేయకపోయినా, ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు తెలియజేస్తే చాలు.

## నాలుగు రోజులు భీమవరంలో "హాట్ ఎయిర్ బెలూన్" ఫెస్టివల్

-మొదటిపేజీ తరువాయి

ఆనందకరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, యువత, కుటుంబాలు ఈ రైడ్‌ను సురక్షితంగా, ఆనందంగా ఆస్వాదించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఒకేసారి ఆరుగురు వరకు ఈ బెలూన్‌లో సుమారు 200 అడుగుల ఎత్తుకు ఎగరగలరని ఆమె అన్నారు. ఈనెల ఏప్రిల్ 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు ఈ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వివరించారు.

**ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం మాత్రమే**

ప్రతిరోజూ ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు, సాయంత్రం 7:30 నుంచి 8:30 గంటల వరకు మాత్రమే రైడ్స్ అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఒక్కొక్కరికి రూ.1600/- లుగా రుసుమును నిర్ణయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. వేసవి సెలవుల సందర్భంగా ఈ కార్యక్రమం ప్రజలకు ఒక వినూత్న అనుభవాన్ని అందిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భీమవరం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగరాణి కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్?కుమార్?రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అదనపు మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, వ్యవసాయ సంయుక్త సంచాలకులు జెడ్.ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రావి రాంబాబు, నిర్వాహకులు విజయరామరాజు, తేజ, సాహిత్య, మౌనిక, పట్టణ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 14 కోట్ల లడ్డూల విక్రయం



**తిరుమల :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. 2025-2026కు సంబంధించి 13,95,43,231 లడ్డూలను విక్రయించారు. 2025-2026 (ఏడాదిలో)లో అదనంగా 1.76 కోట్ల లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. ఈ లడ్డూ విక్రయాల ద్వారా రూ.567 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది టీటీడీ ప్రస్తుతం రోజుకు 4 లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలు ఇలా ఉన్నాయితిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం తర్వాత లడ్డూ ప్రసాదాలను తీసుకుంటారు. గత ఏడాది కాలంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయాలు భారీగా పెరిగాయి. 2025-2026 వార్షిక ఏడాదిలో రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. 2024-2025 విషయానికి వస్తే 12,18,53,535 లడ్డూలను అమ్మారు. 2024-2025తో పోలిస్తే.. 2025-2026 (ఏడాదిలో) అదనంగా 1.76 కోట్ల లడ్డూలను విక్రయించారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది.. శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్క భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా కావాలనుకునే వారికి రూ. 50కి ఒకటి చొప్పున లడ్డూ అందిస్తోంది. 2025-2026 వార్షిక ఏడాదిలో లడ్డూల విక్రయాల ద్వారా రూ. 567 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

# మర్రిగూడెం పాఠశాలలో జల్ పక్వాడ కార్యక్రమం

## --భూగర్భ జలాల పెంపుపై ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు.





**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 17 :** మండలం మర్రిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జల్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యస్. వెంకట్రావ్ మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించే విధానాలు, భవిష్యత్తులో భూగర్భ జలాల పెంపు అవసరాన్ని వివరించారు. నీటి ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అలాగే విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, రాధా, అనిల్ కుమార్, సీత, శాంతి, కాశేశ్వరరావు, కామేశ్వరరావు, రాజులు, మమత తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ట్యాంకులు పరిశీలించిన ఆర్డిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి , మున్సిప ల్ ఇంజనీర్ ఇంతియాజ్ శుక్రవారం సమ్మర్ స్టోరేజ్ (ఎస్ ఎస్) ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మరియు కమిషనర్ మాట్లాడుతూ చిన్న పిల్లల ను రిజర్వాయర్ పరిసర ప్రాంతా లకు ఆడుకోవడానికి పంపవ ద్దు అని తల్లిదండ్రులను కోరారు. రిజర్వాయర్ నందు రెండు చెరువు కట్టలను శుక్రవారం పరిశీలించి రిజర్వాయర్ నందు ఇతరులు ప్రవేశం నిషేధించబడినదని తెలుపుతూ హెచ్చరిక బోర్డును అమర్చడం జరిగింది. అనంతరం ఫిల్టర్ బెడ్స్ ను మరీయు మోటార్ల పనితీరును పరిశీలించడం జరిగింది.

## ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కోసం పోరాడిన పోరాట యోధులకు సన్మానం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు బహుజన రాజ్యాధికార జే.ఏ.సీ ఆధ్వర్యంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ కోసం పాదయాత్ర చేపట్టిన వారికి, సహకరించిన వారందరికీ సన్మానం చేసారు.ఈ సందర్భంగా ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పామిడి సాకే ఓబులేసు ను కేఎం షకీల్ షఫీ జామియా మసీద్ ముత్తవల్లి శాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో అందజేసారు. ఈ సందర్భంగా పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూ ఆర్.డి.టి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కు ఉద్యమాలు చేపట్టిన రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నారా లోకేష్ ను శుక్రవారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారుఅలాగే, తెలుగుదేశం పార్టీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పొలిట్ బ్యూరోలో నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలను తెలియజేశారు

## జనగణన పారదర్శకంగా చేపట్టాలి





**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్17** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన సూపర్వైజర్ ఎనిమినేటర్లు అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శంగా చేపట్టాలని ట్రైనర్లు వెంకటేశ్వర రెడ్డి. నాయబ్ రసూల్ అన్నారు జనగణనపై శుక్రవారం మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రెండో రోజు శిక్షణ తరగతులలో మాట్లాడుతూ మాట్లాడితే దేశ పురోగతికి జనగణమన ఎంతో దోహదపడుతుందని అన్నారు. మొదటి దశలో కుటుంబాలను గుర్తించడం, కుటుంబ యజమాని కుటుంబం మౌలిక వసతులు పరిస్థితుల గురించి నమోదు చేయడం జరుగుతుందన్నారు, 34 అంశాలపై శాఖలు జరుగుతుందని అన్నారు చరమని ద్వారా జనాభా సేకరణ జరపాలని వారు తెలిపారు. ఒకటో తేదీ నుండి 30 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, డిటి వెంకటరమణ డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి ఆరె కౌశిక్, నరసింహారెడ్డి, వీఆర్వోలు భాస్కర్ రెడ్డి, రసూల్, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి



**నంద్యాల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా శ్రీశైలంలోనివెంగళరెడ్డిపేట గ్రామం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 988/1000 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించిన వెంగళరెడ్డిపేట గ్రామానికి చెందిన వి. మధులోహిత ను సత్కరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ మోడల్ స్కూల్ లో చదివి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థిని.. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులు ఈశ్వరయ్య, లక్ష్మీ జయంతి లను అభినందించిన ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి

## ఉర్దూ అకాడమీ కేంద్రాలకు కంప్యూటర్ల పంపిణీ హర్షణీయం

------ మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్

మైనారిటీల సాంకేతిక సాధికారతకు కొత్త దిశ అని వ్యాఖ్య



**హోళగుంద, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి న్యూస్ -** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 300 నూతన కంప్యూటర్లను కేటాయించడం హర్షణీయమని మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైనారిటీల సమగ్ర అభివృద్ధి, ఉర్దూ భాష పరిరక్షణ మరియు ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుందనీ , మైనారిటీ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ప్రామాణిక చర్యలు ప్రారంభించిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యలో ముందుకు సాగేందుకు అవకాశాలు పెరగడంతో పాటు, ఉర్దూ భాష అభివృద్ధికి కూడా మరింత బలం చేకూరనుందన్నారు. మైనారిటీ యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత వెలుగొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీల సంక్షేమం, విద్యాభివృద్ధి మరియు సాంకేతిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు.అలాగే, మైనారిటీ అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలులో ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మార్గదర్శకత్వం మరియు నిరంతర సహకారం కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు మైనారిటీ వర్గాల విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనంతపురం లో పలువురు కీ పరామర్శ



**ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండ నియోజకవర్గనికి చెందిన పలువురు అనంతపురం లో వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న పీఏసీ మెంబర్ నియోజకవర్గ ఇంచార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, గోటుకూరు మళ్ళీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మావారిని బయటకు రాకుండ బందించే ఘనత కంపమల్ల కే ధఖింది



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** కోయిలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో మైసమ్మ అమ్మవారిని బయటకు రాకుండా బంధించే.ఘనత ఒక కంపమల్ల కే దక్కింది అమ్మా వారి పుట్టిన రోజు సందంర్బంగా కంపమల గ్రామంలో ప్రతి సంవత్సరము ఏప్రిల్ 17వ తేదీన మైసూరమ్మ వారిని గ్రామంలో పురవీధుల్లో ఊరేగించేవారు అనివార్య కారణాల వలన గత సంవత్సరం నుండి అమ్మవారిని ఊరేగించడం మానేశారని గ్రామ ప్రజలు తెలిపారు గ్రామంలో అమ్మవారికంటిచూపు ఇళ్ళపైపడలేద కాబట్టి గ్రామంలో సమస్యలు తలెత్తుతున్నాయని ఏదైనా కారణం చేత అమ్మవారి ఊరేగింపు పూజలు ఆగిపోయినట్లయితే అమ్మవారిని మనసారా క్షమాపణ కోరి వీలైనంత త్వరగా పూజలు చేసి అమ్మవారిని గ్రామంలో పురవీధుల వెంట ఊరేగించాలని ప్రజలు కోరుతున్నారు అప్పుడు గ్రామంలో సంతోషం గ్రామం కలకలాడుతూ ఉంటుందని ప్రజల నమ్మకం లేనిచో గ్రామం అకాల కారణమైన భయం అకాలమైన మరణాలు మానసిక ఆశాంతి ప్రశాంతతలేకపోవడం మరియు అనారోగ్య సమస్యలు గొడవలు తలఎత్తవచ్చని పూరాణం చెబుతుంది అమ్మవారిని ఊరేగించక పోవడం వలన లక్ష్మిస్వరూపి అయిన అమ్మవారి అనుగ్రత తగ్గి ఆర్థికమైన ఇబ్బందులు వ్యాపారం లో నష్టాలు ప్రయాణల్లో ఇబ్బందులు ఇళ్లలో ప్రశాతత తగ్గి సభ్యుల మధ్య విబేదాలు అపార్థాలు కుటుంబాలలో సంతోషం హరించుక పోవడం జరుతాయని పురాణం చేబుతుంది కార్యక్రమాలు అపేస్తే అమ్మవారి ఆగ్రహానికి గురై పనులులల్లో అడ్డంకులు గా మారుతాయి గ్రామం పచ్చగా కళకళ లాడుతు ఉండాలంటే మైసూరమ్మావారిని గ్రామంలో పుర వీదులలో ఊరేగించ్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## వెర్బక్ కంపెనీ వారి ఆధ్వర్యంలో చెయ్యేరు హై స్కూల్లో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీమతి పోలిశెట్టి లక్ష్మీపార్వతి జిల్లా పరిషత్ హైస్కూల్లో విర్బాక ( వేరిబిక్ అనిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీ వారి ఆర్థిక సహాయంతో ఆరో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు దాట్లా బుచ్చిబాబు పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విర్బాక్ కంపిని సభ్యులు మాట్లాడుతూ నా కంపెనీ ద్వారా మొట్టమొదటిగా చేయరు శ్రీ పోలిశెట్టి లక్ష్మీపార్వతి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే మరి కొంతమంది ముందుకు వస్తే ప్రతి హై స్కూల్ కి అందజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ విరబిక్ కంపెనీ వారి ఆర్థిక సాయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రతి స్కూల్ కి వెల్బిట్ కంపెనీ వాటర్ ప్లాంట్ లు అందజేయాలని కోరుతూ చెయ్యరు హైస్కూల్లో మరికొన్ని అభివృద్ధి పనుల ప్రారంభిస్తామని అలాగే విద్యార్థులు అందరూ కూడా మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేసారు ఈ కార్యక్రమంలో చెయ్యేరు గ్రామ పెద్దలు కూటమి నాయకులు హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే బుడ్డా



**నంద్యాల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గంలోని రేగడగూడూ రు, పరమటూరు గ్రామాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి క్వింటాలకు కనీస మద్దతు ధర రూ.3699/- తో కొనుగోలు కేంద్రం ప్రారంభం.. హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి మాడభూషి కృష్ణ ప్రసాదుకు ఘన నివాళి

**పాలకొల్లు శాఖా గ్రంధాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ.**



**పాలకొల్లు, ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 17.** పది రోజులు క్రితం అస్వస్థతకు గురై పాలకొల్లులో కన్నుమూసిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యులు, ఆంగ్ల భాషోపాధ్యాయులు మాడభూషి కృష్ణ ప్రసాద్కు (72) గురువారం స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సంతాపసభ లో మాడభూషికి ఘన నివాళులర్పించారు. కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు, ఉపాధ్యక్షులు పీతల ఆనంద్, కార్యదర్శి కే వి వి సత్యనారాయణ, కన్వీనర్, గ్రందాలయ పాలకురాలు వి. శాంతకుమారి, పిఆర్ఓ ఎం ఎన్ వి సాంబశివరావులు మాడభూషి కృష్ణ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు, మాట్లాడుతూ మాడభూషి కృష్ణ ప్రసాద్ సెకండరీ గ్రేడ్ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా, స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం పాలకొల్లు పెనుగొండ లలోని ప్రైవేట్ కాలేజీలలో ఆంగ్ల బోధన సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వృత్తి ఉపాధ్యాయుడిగా ఉన్నా, ప్రవృత్తి సాహితీరంగంలో రచన వ్యాసంగంగా కలిగి ఉన్న కృష్ణ ప్రసాద్ ఆంగ్ల భాషపై ఉన్న పటుత్వాన్ని ప్రస్తావించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, అసామాన్య ప్రతిభా శీలిగా పేరొందిన మాడభూషి దూషణ భూషణాలను సమానంగా స్వీకరించే వారని, మంచి విలువలు కలిగిన విజ్ఞాన ఖనిని ఈ సమాజం కోల్పోయిందని తెలిపారు. కృష్ణ ప్రసాద్ వంటి మహోన్నత వ్యక్తుల ఆశయాలను ఆచరించ కలిగినప్పుడే మనం వారికి ఇచ్చే ఘన నివాళి అంటూ కమిటీ సభ్యులు తమ సందేశాలలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాలకొల్లు శాఖ గ్రంథాలయం సభ్యునిగా కొనసాగుతున్న మాడభూషి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కమిటీ సభ్యులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, పిఎస్ ప్రతాపరాజు, కానుకొలను శ్రీనివాస్, మజ్జి సన్యాసినాయుడు, కొప్పినీడి కళ్యాణ్ కుమార్, పోలిశెట్టి క్రాంతి కుమార్, ఎస్.జయప్రకాష్, చల్లా అన్నపూర్ణేశ్వరరావు తదితరులు ఈ సంతాప సభలో పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ పదవుల్లో బనగానపల్లె నియోజకవర్గానికి పెద్ద పీట



**బనగానపల్లె ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ధనికొండ నాగేశ్వర్ రెడ్డి నంద్యాల జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా, బనగానపల్లె మండలం పలుకురు గ్రామానికి చెందిన కొట్టాల వెంకటేశ్వర్లు యువజన విభాగం కార్యదర్శిగా,అవుకు పట్టణానికి చెందిన కునుకుంట్ల హరి, బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామానికి చెందిన గౌరుగంటి అదానీ బాషా ను జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నిక చేసిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పదవి రావడానికి సహకరించిన జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. తమ మీద నమ్మకంతో ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తాం అని పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీ నాగార్జున రెడ్డి,అంబటి రవిరెడ్డి, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి, సింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి,చెరువుపల్లె పుల్లయ్య, అక్బర్ బాషా,రామసుబ్బయ్య గౌడ్, దశరథ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ సుడిగాలి పర్యటన



**నంద్యాల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** రోజు నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన పద్మశ్రీ మంద కృష్ణమాదిగ అన్న ంఏ లో వున్న 59 ఉపకులాలలో ఉన్న బేడ బుడగజంగం వారిని యస్ ఎల్ నెంబర్. 9. లో పునరుద్దరణ చేసి యస్ సీ ఎ సర్టిఫికెట్ మంజూరు చేయాలనీ వారికి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగాలు అందుకునేలా చేసేవరకు పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు.ప్రభుత్వంతో కూడా చర్చలు జరుపుతామని, ఈ కార్యక్రమం లో బుడగజంగాలకు తోడుగా ఎక్కడికి అక్కడ యం ఆర్ పి యస్ .ఎం ఆర్ పి యస్ వి ఎచ్ పి యస్ నాయకులు అందుబాటులో ఉండి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కోయిలకుంట్ల మండల ఎం ఆర్ పీ యస్ ఎం యస్ పి దండు రామసుబ్బయ్య నాయకులు తదితరులు పాల్గోన్నారు

# ముందస్తు అడ్మిషన్లు ప్రారంభమని ప్రచారం నిర్వహిస్తున్న విజ్ఞాన్ జ్యోతి స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: పిడిఎస్ యు




**గుంతకల్లు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్యను బోధించడం వదిలేసి నూతన అడ్మిషన్లు ప్రారంభమని ప్రచారం చేయి స్తున్న విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ పైన తక్షణమే చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో శు క్రవారం విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ దగ్గర ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ పి.డి.ఎస్. యు నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.భరత్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని స్థానిక పాతు గుంతకల్లు సమీపంలో ఉన్నటువంటి విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు విద్యను బోధించే విషయాన్ని పక్కన పెట్టి విద్యార్థుల చేత 2026బి 2027 అకాడమిక్ ఇయర్ ముందస్తు అడ్మిషన్ ప్రారంభ మని విచ్చలవిడిగా రీల్స్ చేస్తూ ప్రచారం చేయడం జరుగుతుంది. ఇంత విచ్చల విడిగా విద్యార్థుల చేతుల మీదుగా అడ్మిషన్లు ప్రారంభ మని చేయించడానికి విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ యాజమా న్యం ఇంత నీచానికి దిగజా రుతు ఉంటే గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఎంఈఓ 1.మస్తాన్ రావు,2.సుబ్బరాయుడ ఇద్దరు ఏమైనా గుంతకల్లు పట్టణం లో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలతో ఏమైనా లాలూచీకి ఏమైనా పడ్డారా అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా మేము అడుగుతున్నాం. అయ్యా గుంతకల్ మండల విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా మీ యొక్క మీటింగ్లు, మీయొక్క షికారు లు వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్నటు వంటి ఆగడాలను అరికట్టి విద్యార్థుల చేతుల మీదగా అడ్మిషన్ల ప్రారంభమని చెప్పు న్నటువంటి స్కూలపై తక్షణ మే చర్యలు తీసుకొని. విద్యార్థులతో ప్రచారం చేయిస్తున్న విజ్ఞాన్ జ్యోతి స్కూల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనేసీజ్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలోన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లపై చర్యలు తీసుకోలేని పక్షంలో మేము మీయొక్క మండల విద్యాశాఖ కార్యాల యాన్ని ప్రగతిశీల ప్రజాస్వా మ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఈ ధర్నాను ఉద్దేశించి తెలియజేస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు పట్టణ నాయకులు రాజకుమార్, రాజేష్, సాయి, పి.కమల్, ప్రభాస్, కొనకొండల సాయి, వైభవ్, సంతోష్, ఆఫ్రిది, రోహిత్,గౌతమ్, మనోజ్, సుభాష్,శివ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## సిపిఐ సీనియర్ నేత సూరం వెంకటేశ్వర్లు కన్నుమూత

పార్టీకి తీరని లోటు -- నేతల సంతాపం



**కూనవరం, ఏప్రిల్ 17 :ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు సూరం వెంకటేశ్వర్లు (67) శుక్రవారం తెల్లవారుజామున కూనవరం లోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మృతితో ప్రాంతీయంగా పార్టీకి తీరని లోటు ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు.వెంకటేశ్వర్లు మృతికి సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు సంతాపం తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు జుత్తుక సూర్య చంద్రరావు మాట్లాడుతూ, వెంకటేశ్వర్లు లేని లోటును సిపిఐలో ఎవ్వరూ తీర్చలేరని అన్నారు. ఆయన మూడుసార్లు వార్డు మెంబర్గా గెలిచి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు.వెంకటేశ్వర్లు భౌతిక కాయంపై ఎర్రజెండాలు కప్పి పార్టీ నాయకులు జోహార్లు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు, సహాయ కార్యదర్శి వాసం రాము, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుంటుక రంజిత్ కుమార్, జిల్లా మహిళా సంఘం నాయకురాలు గుంటుక కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలో పారా మెడిక్స్ పాత్ర కీలకం.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పేదలకు మెరుగైన వైద్య సేవలందించడంలో పారామెడిక్స్ పాత్ర కీలకం -- ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో పారామెడిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందుండి సేవలు అందిస్తున్న కమ్యూనిటీ పారామెడిక్స్ సేవలను అభినందిస్తూ ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భాస్కరరావు, మండల అధ్యక్షులు రుద్రపంక్తి మల్లికార్జున రావు, పాతపట్నం ఏరియా కమిటీ ప్రెసిడెంట్ కాళ్ల సింహాచలం మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రంలో భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

**ఈఓ కు ఆలయ కమిటీ వినతి**



**హోళగుంద, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి -** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో భక్తులకు ఎదురవుతున్న పలు సమస్యలను ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఆలయ ఈఓ కె.వాణి దృష్టికి తీసుకెళ్లినట్లు కమిటీ సభ్యులు సుధాకర్, రంగస్వామి, అయ్యప్ప, వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఈఓను కలిసి క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను వివరించి, పరిష్కార మార్గాలను సూచించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు ఈవో తో మాట్లాడుతూ అమావాస్య పర్వదినాల్లో కేవలం మన రాష్ట్రమే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తుంటారనీ,ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో గ్రీన్ మ్యాట్లు, భక్తులపై చల్లటి నీటి తుంపర్లు చిమ్మే ఫాగ్ వాటర్ సిస్టమ్ను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. గుడి పరిసరాల్లో వాహనాలు ఇష్టారాజ్యంగా నిలపడం వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని దీనిని అరికట్టడానికి ప్రత్యేకంగా ఒక పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, వాహనాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు.రద్దీకి అనుగుణంగా క్యూలైన్ల సంఖ్యను పెంచాలని, భక్తుల రక్షణ కోసం పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.కొందరు వ్యక్తులు ఆలయం బయటే స్వామి వారి ఫోటోలు పెట్టి, భక్తులతో కొబ్బరికాయలు కొట్టించి పంపిస్తున్నారని.. దీనిపై భక్తులకు అవగాహన కల్పించి, అందరూ గర్భాలయంలోనే స్వామివారిని దర్శించుకునేలా చూడాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో యాచకుల ఇబ్బందులు లేకుండా చూడాలని ఈఓ కు విన్నవించామన్నారు. కమిటీ సభ్యుల విన్నపాలపై ఈఓ కె. వాణి సానుకూలంగా స్పందిస్తూ భక్తుల సౌకర్యార్థం పైన పేర్కొన్న అంశాలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారనీ కమిటీ సభ్యులు సుధాకర్ తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి ముందు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** కాపు వీధిలో డ్రాఫ్ట్ పాస్ పుస్తకాలపై ఎమ్మెల్యే ఎంజీఆర్ ,ఆర్డీఓ సంయుక్త తనిఖీ.ప్రజలకు పారదర్శక సేవలందించేందుకు ముందస్తు చర్యలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కాపు వీధిలో మే నెలలో జరగనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సంబంధిత రైతుల డ్రాఫ్ట్ పాస్ పుస్తకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మామిడి గోవిందరావు టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓతో కలిసి సంబంధిత రైతులను సందర్శించి, గ్రామ మరియు మండల స్థాయి అధికారులచే నిర్వహించిన పరిశీలన విధానాన్ని సమీక్షించారు.పాస్ పుస్తకాల జారీ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా,అర్హులైన ప్రతి పట్టాదారుడికి న్యాయం జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ కూటమి నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎపియస్ ఆర్ టీ సి ఉద్యోగులకు ఏపీ సర్కార్ తీపి కబురు..




**నంద్యాల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** ఆర్టీసీ ఉద్యోగులకు యస్ ఆర్ బి యస్ నిధులు ఇచ్చేందుకు నిర్ణయం.. 2030 మే నెల వరకు రిటైర్ అయ్యే ఉద్యోగులకు చెల్లింపులు. బి8,450 మంది ఎ పీయస్ ఆర్ టీ సి ఉద్యోగులకు రూ.75 కోట్లు విడుదల.. రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ కోసం ఏర్పాటు చేసి, నెలనెలా కొంత పొదుపు చేసుకున్న ఎ పి యస్ ఆర్ టీ సి ఉద్యోగులు..ఆర్టీసీ విలీనం అనంతరం యస్ ఆర్ బి యస్ ను రద్దు చేసిన గత ప్రభుత్వం..పొదుపు చేసిన మొత్తాన్ని ఇవ్వాలన్న ఎపియస్ ఆర్ టీసీ ఉద్యో గుల విజ్ఞప్తితో ఏపీ సర్కార్ చర్యలు..

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

**గజ్జెహల్లిలో కలుషిత నీటి సరఫరా వార్తకు స్పందించిన జిల్లా యంత్రాంగం**
**నీటి నమూనాలను సేకరించడంతోపాటు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అధికారులు**
**అధికారులు తక్షణమే స్పందించడంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



**హోళగుంద, ఏప్రిల్ 17,ప్రజా జ్యోతి న్యూస్ –** గజ్జెహల్లి గ్రామంలో కలుషిత తాగునీటి సరఫరా అనే శీర్షికతో శుక్రవారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రచురించిన వార్తకు జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించింది. ఈ సందర్భంగా జిల్లా ఎపిడెమియాలజీ బృందం మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి. రాధ నేతృత్వంలోని బృందం గ్రామంలో పర్యటించి, పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టింది.జిల్లా సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికార బృందం శుక్రవారం గ్రామమంతటా పర్యటించింది. నీటి నాణ్యతను శాస్త్రీయంగా నిర్ధారించేందుకు నాలుగు కీలక ప్రాంతాల నుండి నమూనాలను సేకరించారు:ప్రధాన ఓవర్ హెడ్ ట్యాంక్,సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న నీటి నిల్వ కేంద్రం.ప్రజల నివాస గృహాల వద్ద సరఫరా అవుతున్న నీటి నమూనాలను సేకరించి త్వరితగతిన ల్యాబొరేటరీకి పంపి, నివేదిక ఆధారంగా తదుపరి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య బృందం ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు గ్రామస్తులతో మాట్లాడుతూ నీటిని తప్పనిసరిగా కాచి, వడపోసుకున్న తర్వాతే తాగాలనీ,వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల భయం వద్దనీ తగిన జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు.నీటి సరఫరాలో ఎక్కడా లోపాలు ఉండకూడదని స్థానిక పంచాయతీ సిబ్బందికి అధికారులు గట్టి ఆదేశాలు ఇచ్చారు.ట్యాంకులను క్రమం తప్పకుండా బ్లీచింగ్ చేయడం, పైపులైన్ల లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన అరికట్టడం ద్వారా సురక్షిత నీటిని అందించాలని డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ వేణుగోపాల్, ఆరోగ్య సిబ్బంది చలపతి, మోక్షేశ్వర్ మరియు పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల వేగవంతమైన స్పందన పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇళ్ల గణన శిక్షణ పూర్తి స్వీయ గణనకు ప్రజల సహకారం అవసరం



**కూనవరం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**భారతీయ జనాభా గణన 2027లో భాగంగా పేజ్ 1 (2026) కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఇళ్ల గణన కోసం కూనవరం మండలంలో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. మండలం టేకులబోరు మండల పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 15 నుంచి 17 వరకు జరిగిన ఈ శిక్షణలో మొదటి బ్యాచ్‌కు చెందిన 28 మందికి మూడు రోజులపాటు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ఈ నెల ఏప్రిల్ 16 నుంచి 30 వరకు మండలంలోని ప్రతి కుటుంబం స్వీయ గణనను అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్తి చేయాలని కోరారు. అలాగే జనాభా గణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, టెక్నికల్ టీం సభ్యులు పి. పున్నయ్య, జిల్లా ఫీల్డ్ ట్రైనర్లు సోండే ఆనంద్, కుంజ జితేంద్ర,ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. జనాభా గణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా స్వీయ గణన పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

# రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్ కు రాజకీయాలలో కొనసాగే అర్హత లేదు. అభివృద్ధి పనుల శంకుస్థాపన సభలో మంత్రి రామానాయుడు.





**పాలకొల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం.ఏప్రియల్ 17.** రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చెయ్యటమే కాకుండా పేద ప్రజల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ లను మూసివేసి పేదల కడుపులు కొట్టిన జగన్ కు రాజకీయాలలో కొనసాగే అర్హత లేదని జగన్ తో పాటు వైసీపీని రాజకీయాలనుండి శాశ్వతంగా వెళ్ళగొట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో పలు చోట్ల పాలకొల్లు మండలం ఉల్లంపర్రు వద్ద నాలుగు కోట్ల కోట్ల 90 లక్షల అంచనాతో చేపట్టిన కాలువ రక్షిత గోడలు నిర్మాణం కాలువ రేవుల నిర్మాణం ఎర్ర వంతెన, నాగరాజు పేట వింతెన,దాసరి నారాయణరావు వంతెనల మరమ్మత్తుల పనులకు గురువారం మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉల్లంపర్రు వద్ద జరిగిన సభలో మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసిపి హయాంలో పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి అనేది లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కూటమి ప్రభుత్వాన్ని అబివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. వారి సహకారం తో పాలకొల్లు నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు నిధులు తేవటం జరుగుతున్నదన్నారు. స్థానిక మహిళలు కోరినందున నర్సాపురం- నిడదవోలు కాలువకు ఉల్లంపర్రు కనకదుర్గ గుడి నుండి పాలకొల్లు మావుళ్ళమ్మ గుడి వరకు 19 రేవులు 70 లక్షలతో నిర్మించనున్నామన్నారు. పాలకొల్లులో 12 వార్డుల ప్రజలకు పరిసర గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న దాసరి నారాయణరావు వంతెనకు మరమ్మత్తు పనులకు 18 లక్షల 50 వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాలకొల్లులో చిరకాలంగా వాడుతున్న ఎర్ర వంతెన మరమ్మత్తు పనులకు 12 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నాగరాజు పేట పరిసర ప్రాంతాల ప్రజలు పాలకొల్లు బైపాస్ కు చేరుకోవటానికి ఉపయోగపడుతున్న నాగరాజుపేట కాలిబాట వంతెనకు మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు 65 లక్షల అంచనా వ్యయం తో ఉల్లంపర్రు కాలువకు సీసీ గోడనిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తమను మూడు సార్లు గెలిపించినపాలకొల్లు ప్రజలనరుణం తీర్చుకోవటానికి పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నానన్నారు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నిధుల లభ్యతను బట్టి చంద్రబాబు పవన్ కళ్యాణ్ల సహకారంతో అన్ని శాఖల మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గంలో 60 గ్రామాలలో ఉపాధి హామీ పనులకు 69కోట్లు మంజూరు చేయించామన్నారు.రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధిలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మరలా విజయం చేకూర్చాలన్నారు. వాళ్ళు ఒకవేళ అధికారం లోకి వస్తే అభివృద్ధి ఏం చేస్తారో చెప్పకుండా రప్ప రప్ప అంటూ మోటార్ సైకిళ్ళపై తిరుగుతున్న గొడ్డలి పార్టీ వారికి ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఏ ఎమ్ సి ఛైర్మన్ కోడి భాస్కరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను రైతుల సమస్యలను అన్నింటిని దృష్టిలో పెట్టుకుని కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న మంత్రి నిమ్మల అభినందనీయులన్నారు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉల్లంపర్రు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపికి కంచుకోటలో నిలిచింది అన్నారు బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్ది జనసేన నాయకులు తులా రామలింగేశ్వరరావు మాజీ జడ్పీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు టిడిపి నాయకులు పి బాబు జీవి, చిన్నమిల్లి గణపతి,పీతల శ్రీనివాస్ మండల గ్రామ టిడిపి జనసేన బిజెపి నాయకులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టు..భావి తరాలకు ఆయువు పట్టు

**జల సంరక్షణ..ఉద్యమంలో భాగస్వాములవుదాం**
**నీటి వృథా.. భావి తరాలకు వృథ..**
**ఇంచార్జీ హెచ్ఎం శ్రీదేవి**



**ఎటపాక, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** మనం సంరక్షించే ప్రతి నీటి బొట్టు భావి తరాలకు ఆయువు పట్టు అని, జల సంరక్షణ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని వి.ఆర్.పురం ఎంఇఓ 2, ప్రధానోపాధ్యాయుడు చిచ్చడి బాబురావు అన్నారు. ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జల్ పక్వాడా కార్యక్రమాన్ని బాబురావు సూచనల మేరకు ఇంచార్జీ సీనియర్ ఉపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి, సునీత మాట్లాడుతూ వేసవిలో నీటి వృథా అరికట్టాలని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కొన్ని ప్రాంతాల్లో చుక్క నీరు దొరక్క నానా అవస్థలు పడుతున్నారని గుర్తుచేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం జల్ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవత్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, శాంతి కుమారి, వెంకటేష్, సలోమి, లక్ష్మణ రావు, అక్షయ్, సత్తిపండు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలు భేష్...

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అన్సర్ భాష..**
**తయారుచేసిన బొమ్మలను పరిశీలిస్తున్న అన్సర్ భాష..**



**చాగలమర్రి ,17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మాతా శిశు సంరక్షణలో అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, వైద్య ఆరోగ్య విషయాల ద్వారా గర్భవతులు బాలింతలకు, చిన్నపిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఇచ్చే సలహాలు, సేవలు భేష్ అని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ తేజేశ్వరి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ అన్సర్ భాష అభినందించారు. శుక్రవారం చాగలమర్రిలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 9వ రోజు పనికిరాని స్థానిక వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అవసరమయ్యే విధంగా బొమ్మలు తయారు చేయుట గురించి పురుషులకు సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషులకు బొమ్మలను తయారు చేయి పద్ధతులు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. బొమ్మల తయారీలో పురుషులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, మౌలాలి, ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సహాయకులు, అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆకలికి కులం లేదు.. సాయానికి మతం లేదు

**వినయ్ కుమార్ చాటిన నిలువెత్తు మానవత్వం!**
**మరువని స్ఫూర్తి.. వెల్లువెత్తిన ప్రశంసలు**



**ఎటపాక, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** సమాజంలో మానవత్వం తగ్గిపోతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ రోజుల్లో, ఆపన్నుల పట్ల ప్రేమ, దయ ఇంకా బతికే ఉందని నిరూపించిన సంఘటన భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. మండుటెండలో ఆకలి, దాహంతో అల్లాడుతున్న ఓ వృద్ధుడికి యువకుడు చేసిన సహాయం స్థానికులను కదిలించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ముదిగొండ వినయ్ కుమార్ గురువారం మధ్యాహ్నం భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదారిపై వెళ్తుండగా, మండుతున్న ఎండలో తలపై భారీ మూటతో నడుస్తున్న ఓ వృద్ధుడు ఆయన కంటపడ్డాడు. వయసు భారంతో వణుకుతూ, అలసటతో ఎండిపోయిన పెదవులతో నడుస్తున్న ఆ వృద్ధుడి పరిస్థితి చూసి వినయ్ హృదయం కరిగింది. కేవలం జాలి చూపించి వెళ్లిపోకుండా, వినయ్ వెంటనే సమీపంలోని చెరుకు రసం బండి వద్దకు వెళ్లి స్వయంగా జ్యూస్ కొనిపించి వృద్ధుడి దాహం తీర్చాడు. అంతటితో ఆగకుండా పండ్లు, చల్లని నీటి బాటిల్ అందించి కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేలా చేశాడు. వృద్ధుడి కళ్లలో కనిపించిన తృప్తి, వినయ్ చేసిన సాయానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.“ఆకలికి కులం లేదు, దాహానికి మతం లేదు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలోనే అసలైన తృప్తి ఉంది” అని ముదిగొండ వినయ్ కుమార్ తెలిపారు. వినయ్ చేసిన ఈ చిన్న సహాయం సోషల్ మీడియాలో మరియు స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. “ఇలాంటి యువత ఉన్నంతకాలం సమాజంలో మానవత్వం బతికే ఉంటుంది” అంటూ గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. చిన్న వయసులోనే సామాజిక స్పృహతో ముందుకొచ్చిన వినయ్ చర్య నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. కులమతాలకు అతీతంగా, ఆడంబరాలకు దూరంగా వినయ్ చాటిన మానవత్వం సమాజానికి మంచి సందేశాన్ని అందించింది.

## భగ భగ మంటున్న భానుడు..

**భయంతో బయటికి రాని పరిస్థితి..**
**పని ప్రదేశాలలో వడదెబ్బకు గురవుతున్న కూలీలు..**
**ఎండ దెబ్బకు కాలిపోయిన వాటర్ బాటిల్..**



**చాగలమర్రి , ఏప్రిల్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అధిక ఉష్ణోగ్రతతో ఎండల తీవ్రత అధికం కావడంతో బయటికి వస్తే భగభగమంటున్నాం భానుడి భయంతో బయటికి రాలేని పరిస్థితి చాగలమర్రి మండలంలో నెలకొంది. వృద్ధులైన వారు, అనారోగ్యంతో మంచం పట్టిన మరెందరో ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కొందరైతే వడదెబ్బతో ఆసుపత్రులకు పరుగు పెడుతున్నారు. వ్యవసాయ పనులు చేసే వారికి, ఉపాధి పనుల వద్ద పనులు చేసే కూలీలు సోమసిలి నిరసించి పోతున్నారు. పశు సంపద ఉన్న రైతులు ఎండ దెబ్బకు తట్టుకోలేక వ్యవసాయ పొలాల్లో ఉన్న చెట్ల వద్దకు, బోర్ల వద్దకు పరిగెడుతున్నారు. పని ప్రదేశంలో బాటిళ్లు సైతం ఎండ తీవ్రతకు మాడిపోతున్నాయి. వ్యవసాయ క్షేత్రంలో, పని ప్రదేశంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు , సచివాలయ కార్యదర్శిలు, అందచేస్తే వడదెబ్బకు గురైన వారు కొంతవరకు ఆరోగ్యంగా ఉంటారని గ్రామస్తులు కోరుతున్నారు. బస్టాండు బస్ షెల్టర్ల వద్ద, త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే కొంతమేరకు ఉపశమనం పొందవచ్చని అధికారులను కోరుతున్నారు. కళాశాలలో, పాఠశాలల్లో , పరిశుభ్రమైన త్రాగునీటిని విద్యార్థులతో పాటు ప్రజలకు కూడా అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేస్తే మంచిదని పలువురు కోరుతున్నారు. కొందరు యువత బావుల వద్దకు, చెరువులు కుంటల వద్దకు, డ్యాముల వద్దకు, వ్యవసాయ బోర్ల వద్దకు వెళుతున్నారు. స్థానిక అధికారులు, పోలీస్ సిబ్బంది , తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంది. గ్రామాలలో గడ్డివాముల దగ్గర ప్రమాదం వాటిల్లకుండా, చెరువులో బావులు కుంటలు దగ్గర పిల్లలు స్నానం చేయకుండా చర్యలు తీసుకుంటే మంచిదని పలువురి అభిప్రాయం. ఆటవిడుపుగా అడవులలోకి వెళ్లి నిప్పు పెట్టకుండా అటవీ సమీప గ్రామస్తులకు సంబంధిత అటవీశాఖ అధికారులు అవగాహన కల్పిస్తూ, ఉండాలని కోరుతున్నారు.

## మాత శిశు సంరక్షణకు సమిష్టి సహకారం అవసరం... సి డి పి ఓ..

**పౌష్టికాహారం, ప్రీ స్కూల్ బొమ్మలను పరిశీలిస్తున్న సిడిపిఓ తేజేశ్వరి..**



**చాగలమర్రి , ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అంగన్వాడి కేంద్రాల పరిధిలో మాతా శిశు సంరక్షణకు అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, లబ్ధిదారుల సమిష్టి సహకారం అవసరమని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకము ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ అధికారిని తేజేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె అంగన్వాడి టీచర్లు ఏర్పాటుచేసిన వివిధ రకాల ప్రీ స్కూల్ పిల్లల బొమ్మలను, పరిశీలించారు. పురుషులకు కూడా అవగాహన కల్పించారు. ఈమె వెంట చాగలమర్రి మండల సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సహాయకులు, అంగన్వాడి కేంద్రాలలోని లబ్ధిదారులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడుకి అండగా టిడిపి నేతలు



**పెద్దకడబూరు ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి )** పెద్దకడబూరు మండలంలోని లక్షి పెట కాలనీలో గురువారం రోజున అగ్ని ప్రమాదానికి దగ్ధమైన గుడిసె జల్లి చిన్న ఆంజనయ్య కుటుంబానికి భరోసాగా నిలబడుతామనీ మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద రెడ్డి పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ మీ సేవ అంజినేయులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో దగ్ధమైన వారి కుటుంబానికి 10వేల రుపాయలు ఆర్థిక సాయం, అలాగే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని వారి కుటుంబానికి అండగా నిలబడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ వీ.రామాంజనేయులు, రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు మల్లికార్జున,యూనిట్ ఇంచార్జ్ తలారి అంజి, డీలర్ ఈరన్న, లక్ష్మన్న,యువరాజ్, ఈరన్న ,ఓబులేసు,చిన్న హనుమన్న, వెంకటేష్ పాల్గొనడం జరిగింది

## మండల తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా భీమవరపు గంగుల నియామకం.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్** . అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆర్గనైజింగ్ నూతన సెక్రటరీగా భీమవరపు గంగులను నియమించినట్లు అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శివేరి ధొన్ను దొర అరకు పార్టీ కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు. ప్రతీ కార్యకర్త పార్టీకి అవసరమని కార్యకర్త పార్టీకి అందించిన సేవలను గుర్తించి మండల నియోజవర్గ స్థాయి పదవులు పొందుతారని దొరఅన్నారు.ఈ సందర్భంగా నూతన ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంగులు అనంతగిరిలో విలేకరితో మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పార్టీకి సేవలందిస్తానని పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించినదోన్ను దొరకు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావుకు. మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**పోస్టుల్లోనే విడుదల చేసిన పిఆర్టియు...**



**చాగలమర్రి , ఏప్రిల్ 17 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి పిఆర్టియు ఆధ్వర్యంలో ఈనెల 21న కలెక్టరేట్ వద్ద 25న విజయవాడ ధర్నా చౌక వద్ద జరిగే ధర్నాలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పి ర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు భాష జిల్లా కౌన్సిలర్లు నారాయణమూర్తి, రవి ప్రకాష్ రెడ్డి కోరారు. శుక్రవారం చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య గారిచే ధర్నాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొరుసు దస్తగిరి, శ్రీనివాసులు,వెంకటేశ్వర్ రెడ్డి,సూరిబాబు, జయన్న,మోహన్ రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పీర్ గైబుసా వల్లి దర్గా ఉరుసులో పటిష్ట బందోబస్తు



**ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం పీర్ గైబుసా వల్లి దర్గా ఉరుసు సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉరుసు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా జమ్మలమడుగు డీఎస్పీ కే. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు జమ్మలమడుగు రూరల్ సీఐ సీ. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దముడియం ఎస్ఐ సుబ్బారావు, మైలవరం ఎస్ఐ డాక్టర్ సి. శ్యాంసుందర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే గొడవలు, దొంగతనాలు వంటి ఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ భద్రతా ఏర్పాట్లు చేశారు.దర్గా ప్రాంగణంలో ఖవాలి కార్యక్రమం జరిగే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ఉరుసు వేడుకలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి.

# ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలి

**– ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలి**

**– రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్**



**అమరావతి ,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు.పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సమావేశం శుక్రవారం నాడు అమరావతిలోని వెలగపూడి శాసనసభ కార్యాలయంలో రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ సంస్థల గత ఐదేళ్ల ఆదాయ, వ్యయాలు, వార్షిక నివేదికలు మరియు సాధారణ కార్యకలాపాలను సమీక్షించేందుకు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ ,ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు,ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ మెడికల్ హౌసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సంస్థల పనితీరును కమిటీ సభ్యులు పరిశీలించారు. సమావేశంలో ఆయా సంస్థల డైరెక్టర్స్, ఉన్నత అధికారులు హాజరై తమ సంస్థల ప్రగతి, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై కమిటీకి వివరణ ఇచ్చారు. కమిటీ సభ్యులు సంస్థల పనితీరుపై ప్రశ్నలు అడిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సూచనలు చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పియుసి కమిటీ సభ్యులైన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గిడ్డి సత్యనారాయణ , పియుసి అధికారులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు**



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**రాష్ట్రంలో దేశంలో దళితులపైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా దళితులంతా ఐక్యంగా ముందుకు సాగడానికి సంసిద్ధం కావాలని,దళిత హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానియేలు, వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన ఆదివారం జరుగు దళిత హక్కుల పోరాట సమితి కడప జిల్లా మహాసభలు బద్వేల్ లో జరుగుతున్న సందర్భంగా శుక్రవారం జె.వి భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలు వెంకటరమణ మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న అరాచక పాలనపై దళిత ప్రజానీకం తిరుగుబాటు చేయవలసిన అవసరం ఆసన్నమైందని వారన్నారు.కంచె చేను మేసినట్లు, ప్రభుత్వాలే దాడులకు ప్రోత్సాహం ఇస్తున్నాయంటే, ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఉందా అన్నారు. దళితులను అణగదొక్కే ప్రయత్నం వారిపై జరిగే దాడులను ఎదుర్కొనుటకు దళితులంతా ఐక్యంగా ముందుకు కథలాలన్నారు.బద్వేలు డివిజన్ పరిధిలోని నలుగురు ఎస్సీ యువకులు హత్య చేయబడ్డారని, ఇలాంటివి రాష్ట్రంలో దేశంలో ఎన్నో ఘోరాలు జరుగుతుంటే ప్రభుత్వం,ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. దళితులపై జరిగే దాడుల పైన, వారిపై జరిగే వివక్ష పైన, వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన హక్కుల కోసం బద్వేల్ లో జరగబోయే కడప జిల్లా మహాసభలు వేదికగా కానున్నాయని,ఈ మహాసభలకు బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా దళిత ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు, ముఖ్య అతిథులుగా డిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కురవది సుబ్బారావు గారు, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారు, హాజరవుతున్నారని తెలిపారు.'ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి బద్వేలు ఏరియా కార్యదర్శి గూడూరు పెంచలయ్య జిల్లా ఉపాధ్యక్షులు విజయ కుమారి రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ సుధాకర్ నాయకులు, నరసింహ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనతోనే ఆరోగ్య రక్షణ

**చిన్న నల్లకుంటలో 'ఇండోర్ స్ప్రేయింగ్' ప్రారంభం**

**ప్రజలకు అవగాహన కల్పించిన డా. దుర్గాప్రసాద్**





**ఎటపాక, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**జాతీయ కీటక జనిత రోగ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండలంలో దోమల నివారణ చర్యలు ముమ్మరమయ్యాయి.కూనవరం సబ్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం చోడవరం సచివాలయ పరిధిలోని చిన్న నల్లకుంట గ్రామంలో మొదటి విడత ఇంటి లోపలి మిగులు పిచికారి (ఐఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిపాక పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ పిచికారి కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు..ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీటి నిల్వలు ,పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నీరు చేరకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ జి. సీతమ్మ, ఎంటిఎస్ రాజేష్, ఏఎన్ఎంలు జి. శ్రీలత, రమణి, హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.సిబ్బంది స్వయంగా ఇళ్లలోకి వెళ్లి పిచికారి పనులను పర్యవేక్షించడమే కాకుండా, దోమల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ పిచికారి ద్వారా గ్రామంలో దోమల ఉధృతి తగ్గి, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అడ్డుకోవచ్చని అధికారులు ధీమా వ్యక్తం చేశారు.

## ఓనుకొండ గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు రోజు విధులకు హాజరవుతున్నారు. గ్రామస్తుల స్టేట్మెంట్.




**అనంతగిరి మండలం. ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయతీ. పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిఓను కొండ గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు సిరగం లచ్చన్న ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేక పక్షవాతంతో బాధపడుతున్న కుమారుడు సహాయంతో రోజు విధులు హాజరవుతున్నారని ఉపాధ్యాయుడు విధుల కు హాజరు కావటం లేదని ఇటీవల కాలంలో వెలువడిన ఆరోపణలలో వాస్తవం లేదని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు. గ్రామస్తులు శుక్రవారం నాడు పెద్ద బిడ్డ పాఠ శాల ఇన్చార్జి హెచ్.ఎంకు లిఖితపూర్వకముగా తెలియజేసినట్లుప్రజా జ్యోతి దినపత్రికకు సమాచారం అందజే శారు. కుమారుడు విద్యావంతుడు కావడంవల్ల తండ్రికి సహాయ సహకారాలు అందిస్తున్నారని తప్ప ఎటువంటి లోపాలు లేవని గ్రామస్తులు స్పష్టం చేశారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దువ్వూరు, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు రైతు సేవ కేంద్రం వద్ద జొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగసుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి కాలంలో సాగు చేసిన జొన్న పంట,ఈ క్రాప్ లో నమోదైన రైతులు ప్రభుత్వ మద్దతు ధరతో అనగా క్వింటా 3699 /- కొనుగోలు కేంద్రంలో అమ్ముకొనుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.రైతు సేవా కేంద్రం పరిధిలో రిజిస్ట్రేషన్ అనగా నమోదు చేసుకొని రైతులకు ఫలానా తేదీన జొన్నలు కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొనుటకు తమ చరవాణికి సందేశం వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి,మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, డీసీఎంఎస్ అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ రఘు రామ్ రెడ్డి,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ,రామ్ చరణ్ గ్రామ వ్యవసాయ సహాయకులు మనోజ్,ఫరీదా మరియు దువ్వూరు డీసీఎంఎస్ రామసుబ్బారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## బద్వేల్ ప్రాంతంలో వయోజన విద్యాకేంద్రాల ఏర్పాటు




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** లిట్రసి ఇండియాట్రస్ట్, చెన్నై ఆర్థిక సహాయంతో వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటుచేసి చదువు రానివారికి రాత్రిపూట బడుల ద్వారా విద్యను అందించడం కోసం మమ్రే ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవాసంస్థవారు బద్వేల్ ప్రాంతంలో సేవలందిస్తున్నారు.2024 సంవత్సరంలో మమ్రే ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గత ఏడాది కలసపాడు,బద్వేల్ మండలంలో పది గ్రామాలలో ఈ విద్యకేంద్రాలు ఏర్పాటు చేసి విద్యను అందించారు.ఈ ఏడాది బద్వేల్ మండలంలో నందిపల్లి, కొత్తచెరువు, వీరబల్లె,ఫాదర్ వాండర్వాక్ నగర్, బి మఠం మండలంలో ఎన్ గొల్లపల్లె గ్రామాలలో విద్యకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మమ్రే ఫౌండేషన్ అధినేత మరియు వయోజన విద్యాకేంద్రం పీఓ డాక్టర్ సుందరం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ సెయింట్ పాల్ సియస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ డా.. జి.మధుకర్ రాజ్ పాల్గొన్నారు.అలాగే విద్యాబోధనకు అవసరమైన పరికరాలు.పుస్తకాలు, పలకలు, బ్లాక్ బోర్డు తదితర వస్తువులను ఉచితంగా విద్యావాలెంటీరీలకు అందజేశారు.ఈ కార్యక్రంలో మమ్రే ఫౌండేషన్ సిబ్బంది మరియు విద్యా వాలంటరీలు జింకా శాంతమ్మ,చందన,మాధవి, సౌందర్య, రెడ్డియ్య,గుర్రమ్మ,లక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లికస్తూరిబా విద్యాలయంలో!.. ఎం.పి.పి కారం లక్ష్మీ!..

**ఎం.పి.డి.వో ఇమ్మానియల్!.. ఆకస్మిక సందర్శన!..**

**విద్యార్థుల తాగునీటి కష్టాలకు విముక్తి!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**విద్యార్థుల త్రాగు నీరు కష్టాలకువిముక్తి కలిగించామని,ఎం.పి.పి కారం లక్ష్మీ స్పెషల్ ఆఫీసర్ ఎం.పి.డి.వో ఇమ్మానియల్, స్పష్టంచేశారు. శుక్రవారం మండల కేంద్రమైనరేఖపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎం.పి.పి) కారం లక్ష్మి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పి.డి.వో,)పి ఇమ్మానియల్, శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లోని మౌలిక సదుపాయాలు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను వారు స్వయంగా పరిశీలించారు. తాగునీటిఎద్దడి సందర్శనలో భాగంగా ఎం.పి.పి, విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ ప్రధాన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.హాస్టల్‌లో ప్రస్తుతం ఉన్న నీటివనరులు సరిపోవడం లేదని,తాగునీటి సమస్య తీవ్రంగా ఉందనిఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే క్యాంపస్‌లో కొత్తబోరు బావిని ఏర్పాటు చేయాలని వారు ఎం.పి.పి,ని ఎం.పి.డి.వో, ఇమ్మానియల్,ని కోరారు. విద్యార్థులవిన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎం.పి.పి కారంలక్ష్మి, ఎం.పి.డి.వో, ఇమ్మానియల్ అక్కడికక్కడే కీలక నిర్ణయంతీకొని హామీఇచ్చారు. విద్యార్థులఅవసరాల దృష్ట్యా, మండలపరిషత్ నిధుల నుండి వెంటనే కొత్త బోరు వేయిస్తామని హామీఇచ్చారు. హాస్టల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందోలేదో పర్యవేక్షించారు. భోజననాణ్యత విషయంలో రాజీ పడొద్దని సిబ్బందిని ఆదేశించారు. కిటికీలు మరుగుదొడ్లు విద్యుత్ దీపాలువంటి ఇతరవసతులపై నివేదిక సిద్ధంచేయాలని సూచించారు. విద్యార్థులఆరోగ్యం, చదువు మాకుముఖ్యం. తాగునీటి సమస్యను, యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తాం. హాస్టల్‌లో ఉన్న ఇతర చిన్న,చిన్న సమస్యలనుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన నిధులుమంజూరు చేయిస్తాం. భవిష్యత్ కార్యాచరణ ఎంపీడీవో ఇమ్మానుయేలు మాట్లాడుతూ హాస్టల్ నిర్వహణలో ఎటువంటిలోపాలు ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని వార్డెన్ కు సూచించారు.విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్నిరకాల చర్యలు చేపడతామని భరోసాఇచ్చారు. ఈపర్యటనతో తమసమస్యలు తీరుతాయని విద్యార్థినులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి ఎం.పీ.టీ.సీ పూనం. ప్రదీప్ కుమార్, కస్తూరిబాయి ఎస్.ఓ. సి.పి.ఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండలకార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు,కారం సుందరయ్య మండల నాయకులు గుండెపోడి లక్ష్మణరావు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఘన వీడ్కోలు

## ఉద్యోగావకాశాల కోసం సమగ్ర శిక్షణ ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ






**రాయచోటి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారంనాడు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో ప్రతి విభాగానికీ సమాన ప్రాధాన్యం ఉందని తెలిపారు. విద్యార్థులు తాము ఎంచుకున్న విభాగంలో మొదటి సంవత్సరం నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుతూ, ప్రాక్టికల్స్ మరియు అకాడమిక్ అంశాలలో పట్టు సాధించి, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కళాశాలలో అన్ని విభాగాలకు అధునాతన ల్యాబ్ సౌకర్యాలు కల్పించామని, అలాగే అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన విద్యార్థులకు 100% ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కళాశాల కృషి చేస్తోందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండి, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాల విషయంలో సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థుల పరస్పర సహకారం కళాశాల అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపర్చిన ఏకలవ్య విద్యార్థులు





**చింతూరు ఏప్రిల్ 17దప్రజాజ్యోతి** చింతూరు ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ ఫలితాల్లో ఎం. జయరామకృష్ణ 500 మార్కులకు గాను 478 మార్కులు (95.60%) సాధించి స్టేట్ ఏకలవ్య స్కూల్ మరియు పోలవరం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. బి. నవతేజ 447 మార్కులు (89.40%) సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, ఎం. వెంకటలక్ష్మి 437 మార్కులు (87.40%) సాధించి తృతీయ స్థానాన్ని పొందారు.ఈ సందర్భంగా చింతూరు ఐ టీ డి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దలీప్ సింగ్‌ను అభినందించారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వం, క్రమశిక్షణాబద్ధమైన పరిపాలన, విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వలన పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని తెలిపారు.ప్రిన్సిపాల్ అందించిన నాణ్యమైన మార్గదర్శకత్వం, బోధనా సిబ్బంది కృషి, పాఠశాలలో అమలు చేస్తున్న బోధన పద్ధతులు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడంలో ప్రిన్సిపాల్ కీలక పాత్ర పోషించారని వివరించారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ దలీప్ సింగ్, బోధనా సిబ్బందిని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అభినందించారు.

# హక్కుల అణచివేతపై కార్మిక తిరుగుబాటు తథ్యం

**ఏప్రిల్ 26 -28 వరకు తిరుపతిలో ఏఐటీయూసీ18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్ పిలుపు**




**రాయచోటి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** పాలకుల విధానాల వల్ల హరించుకుపోతున్న కార్మిక హక్కులను, చట్టాలను కార్మిక పోరాటాలు ద్వారానే సాధించుకోవాలని,కార్మిక హక్కులను అణచివేయాలని చూస్తే చరిత్ర పునరావృతమవుతుందని, తిరుగుబాటు తప్పదని ఏఐటీయూసీ జిల్లా ,వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్ కుమార్ అన్నారు.శుక్రవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ కుమార్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడులు పెరిగాయన్నారు. బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కాదని, 12 గంటల పనిని అమలు చేసేందుకు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గత 15 ఏళ్లుగా 50 లక్షల మంది షెడ్యూల్ కార్మికుల కనీస వేతనాల్లో పెంపుదల లేదన్నారు. మున్సిపల్, అంగన్వాడీ ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాల పెంపును పాలకులు నిరాకరిస్తున్నారని తెలిపారు. ఎనిమిది వేల కోట్ల నిధులు ఉన్నా, 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు.దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల బాటలో నడుస్తున్న పరిశ్రమలను నష్టాలు సాకుతో ప్రైవేటీకరణ చేసి, కారు చౌకగా అమ్మేస్తున్నారని విమర్శించారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్మిక ఓట్లతో రెండో వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ, కార్పొరేట్ల సేవలో పాలకులు మునిగిపోతున్నారని విమర్శించారు. కార్మికులకు విస్మరిస్తే ప్రభుత్వాల పతనం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాయచోటి మున్సిపాలిటీ శాఖా కార్యదర్శి. కేశవరావు.శేషయ్య. బాలాజీ. వినయ్. రమణ రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీటాలెంట్ కి!..మాసపోర్ట్!..

**ఎల్లప్పుడూఉంటుంది!..**

**ఎస్సై ఎస్.కె సాధిక్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్17(ప్రజాజ్యోతి,ప్రతినిధి)** మీటాలెంట్ కి, మాసపోర్ట్ ఎల్లప్పుడూ ఉంటుందని ఎస్సైఎస్.డి సాధిక్, స్పష్టంచేశారు. శుక్రవారం,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలఫలితాల్లో వరరామచంద్రాపురం,జూనియర్ కాలేజీలో ఉత్తమప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు తమవంతుగా ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని నగదు అందజేసి అభినందిచామని వివరించారు. ఏకాగ్రత, పట్టుదల ఉంటే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను సేరుకోవచ్చునని ఎస్సై ఎస్.డి సాధిక్, సూచించారు.బి సాహితీ సౌజన్య,వి అమృత,కె దుర్గ వైష్ణవి,అభినందించి ప్రశంసించారు. ఈ అద్భుత విజయాన్ని అందుకున్న విద్యార్థులకు ఈఅద్భుతమైన విజయంవెనక వెన్నుతట్టి ప్రోత్సహించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సైలు,కె రాజేశ్వరరావు,పి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బి.వి.వి.ఎస్ నారాయణ, కానిస్టేబుల్ కళ్యాణ్ కుమార్, వరరామచంద్రా పురం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నాగులు మీరా,అధ్యాపకులు ఎస్ సాయి రమణ,బి శివప్రసాద్, ఎం చినబాబు,తదితరులు హాజరయ్యారు.

# గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి కొత్త దిశ

# డీఎస్‌బీసీయూ ఛైర్మన్‌గా కడియం మణికంఠ



**బాపట్ల ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉమ్మడి ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ (డి,ఎస్,బి,సి,యు) త్రిసభ్య కమిటీకి కుంకలమర్రుకు చెందిన కడియం మణికంఠను ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత త్రిమెన్ కమిటీ పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఈ నియామకం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం, 1964లోని సెక్షన్ 32(7)(ఎ )(ఐ) ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వుల మేరకు కమిటీ కొనసాగనుంది. కమిటీ సభ్యులుగా టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన వై. పద్మావతి, సీఎస్ పురం మండలం వెంకటాయచెరువుకు చెందిన కె. వెంకట కొండయ్య బాధ్యతలు నిర్వర్తించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందిస్తూ, గొర్రెల పెంపకందారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం దిశగా కమిటీ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా చేరవేయడం ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.పశుసంవర్ధక రంగంలో అభివృద్ధికి, గ్రామీణ జీవనోపాధి బలోపేతానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. కొత్త కమిటీ నాయకత్వంలో గొర్రెల పెంపకందారులకు మరింత మద్దతు, అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఆపరేషన్ గరుడ మెడికల్ షాపుల తనిఖీలు



**రాయచోటి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ గరుడ" కింద ఈగిల్ సెల్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా యన్ ఆర్ ఎక్స్ వర్గానికి చెందిన అల్ట్రాసెట్, ఆల్ప్రాజోలామ్, క్లోనాజెపామ్ వంటి మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించరాదని స్పష్టం చేశారు.ప్రిస్క్రిప్షన్ ఉన్నప్పుడే రిజిస్టర్‌లో నమోదు చేసి మందులు ఇవ్వాలని, షాపుల రికార్డులు, బిల్లులు, లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. గడువు ముగిసిన మందులను విక్రయించరాదని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు వైద్యుల సూచన మేరకే మందులు వినియోగించాలని అధికారులు సూచించారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**రాయచోటి అర్బన్ సీఐ వెంకటాచలపతి**



**రాయచోటి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** రాయచోటిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ వెంకటాచలపతి హెచ్చరించారు. డీఎస్పీ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు కొత్తపల్లిలో పోలీసు సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా యువత గంజాయి, సొల్యూషన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్న ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాయచోటిలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని, రాత్రి 10:30 తర్వాత అత్యవసరం అయితే తప్ప బయట తిరగకూడదన్నారు. వ్యాపారులు కూడా సమయానికి దుకాణాలు మూసివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## మేలోపు పెట్రోల్ బంకు పూర్తి: కలెక్టర్



**బాపట్ల ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణ అభివృద్ధిలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ పెట్రోల్ బంకును మే నెలాఖరుకల్లా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సుమారు 507.7 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ బంకు ద్వారా పెట్రోల్, డీజిల్ సరఫరాతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని సూచించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఈ ప్రాజెక్టు అమలు జరుగుతోందని, అవసరమైన అన్ని ఒప్పందాలు పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా కచ్చితంగా ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో పురపాలక సంఘం కమిషనర్ జి. రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, మున్సిపల్ ఇంజినీర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి యువత నేత ఆశిష్ లాల్ కు ఘన స్వాగతం

**.నామా సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన యువత**



**తాళ్లపూడి, ఏప్రియల్ 17, ప్రజాజ్యోతి న్యూస్** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులై తొలిసారి కొవ్వూరు నియోజకవర్గానికి విచ్చేసిన కొత్తపల్లి ఆశిష్ లాల్ కు కాపవరం జంక్షన్ వద్ద కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాపవరం నుంచి కొవ్వూరు నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు . ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ కు , పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేస్తూ ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. తాళ్లపూడి మండలం నుంచి నామా సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో భారీగా యువత పాల్గొని ర్యాలీ ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కార్డన్ అండ్ సెర్చ్‌తో నేరాలపై కట్టడి ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో నేర ప్రవృత్తి, రౌడీయిజం, గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని డీఎస్పీలతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ, నేర నియంత్రణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల తగ్గింపుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సున్నిత ప్రాంతాలు, తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఆపరేషన్లలో రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై సమగ్ర తనిఖీలు చేపడుతున్నామని, కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలు సేకరించడం, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని వివరించారు. రౌడీషీటర్ల కదలికలు, జీవనశైలిపై కూడా నిశితంగా పర్యవేక్షణ కొనసాగుతున్నదని తెలిపారు. జిల్లాలోని మూడు సబ్‌డివిజన్ల పరిధిలో ఏకకాలంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 34 కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించగా, 14 మంది చెడు నడత కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయడంతో పాటు 614 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, తమ ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే 112 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, ఎస్‌బీ-2 ఇన్స్పెక్టర్ ఎం. రాంబాబు పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాస రావు, బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి, చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ప్రజా జ్యోతి న్యూస్ మార్చి 17** ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ గా బాధ్యతలు తీసుకున్న బీబీ నాగరాజును ఎమ్మార్పీఎస్ నాయకులు కలిశారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐ బీవీ నాగరాజు తో మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి బాల ఓబులేసు కెపిఎస్ ఓబులేసు తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు

## మౌలికసదుపాయాల ఏర్పాటుకు సహకరించాలి!..

**వాగుదాటాలంటే ప్రాణసంకటమే!..**

**వంతెననిర్మించాలని ఎం.పి.పి కారం లక్ష్మి!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులలేమి సామాన్యప్రజల ప్రాణాలమీదకు తెస్తోందని,తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వరరామచంద్రాపురం ,ఎం.పి.పి,కారం లక్ష్మి, డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని ములకనపల్లి పంచాయతీపరిధిలో గల మీడియం గుంపు,సిరియా గుంపు, గ్రామాలను ఎం.పి.డి.వో,పి ఇమ్మానియల్,సందర్శించారు.శాశ్వత వంతెననిర్మాణం,"మీడియం గుంపు" మరియు "సిరియాగుంపు" గ్రామాలమధ్యఉన్నవాగు స్థానిక గిరిజనులకుశాపంగా మారింది. వర్షాకాలంలో ఈవాగుదాటడం ప్రాణసంకటంగా మారుతోందని ఎం.పి.పి, ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడతక్షణమే పక్కావంతెన నిర్మించాలని ఆమెకోరారు.వంతెన నిర్మాణానికి సమయంపట్టే పక్షంలో,ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే సిమెంట్ పైపులు వేసి తాత్కాలిక రహదారిని పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. "సిరియా గుంపులో"సాగునీటి మోటార్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరుకు రావడంతో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయం పై ఎం.పి.పి, స్పందిస్తూ, తక్షణమే కొత్త ట్రాన్స్‌ఫార్మర్, ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖఅధికారులకు సూచించారు. గిరిజనగ్రామాల అభివృద్ధికి రహదారులు, సాగునీరు ప్రాథమిక అవసరాలు, నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజనుల జీవనం అస్తవ్యస్తమవుతోంది. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి.?ఈ కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి. సంతోష్ కుమార్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కారం సుందరయ్య,, మండల నాయకులు గుండె పూడి.లక్ష్మణరావు,సర్పంచ్ సవలం మారయ్య మోసం సత్యనారాయణ జల్లి రాము, మడివి గుంపు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాతకోట గ్రామానికి రహదారి సౌకర్యం స్థానిక ప్రజలు ఇక్కట్లు.

**గ్రామ పెద్ద భీమరాజుసొంత నిధులతో రహదారి నిర్మాణం.**

**ప్రభుత్వ తీరుపై ఆగ్రహం.** **అనంతగిరి మండలం. ఏప్రిల్ 17. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్** శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం అనంతగిరి గ్రామ పంచాయ తీ పరిధి. పాతకోట గ్రామానికి సరైన రహదారి లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రహదారి సౌకర్యం కల్పించాలని పలుమార్లు ప్రజా ప్రతినిధులు. అధికారుల కు వినతి పత్రాలు అందజేసిన ఫలితం కనిపించక పోవడంతో గ్రామానికి కొంత




దూరమైనా రహదారినిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో పాతకోట గ్రామస్తులు కంకణం కట్టుకొని నిర్మాణానికి పూనుకోగా పాతకోట గ్రామ పెద్ద చిట్టం భీమరాజు ముందుకు వచ్చి తన సొంత నిధులతో బుల్డోజర్ ఏర్పాటు చేసి వంద మీటర్ల రహదారి నిర్మాణం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని పత్రికా ప్రకటన చేస్తున్నారు తప్ప గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణాలు మచ్చుకైనా కనిపించడం లేదని ఉదాహరణకు పాతకోట గ్రామం అని స్థానిక ప్రజలు గుర్తు చేశారు. రహదారి నిర్మాణ కార్యక్రమంలో గ్రామ పెద్ద భీమరాజు. హ్యూమన్ రైట్స్ మండల సెక్రెటరీ చిట్టెం రమేష్. గ్రామస్తులు విజయ్ వెంకట్రావు సింహాద్రి మధు కొండప్ప గాసి తదితరులు పాల్గొన్నారు.

## వెలగపూడిలోని శాసనసభ సచివాలయం కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శుక్రవారం వెలగపూడిలోని శాసనసభ సచివాలయం కమిటీ హాల్-1లో పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలపై ఈ సమావేశంలో చర్చించారు. ఏపీ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, ఏపీ ఆరోగ్య వైద్య గృహనిర్మాణ మౌలిక సదుపాయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్, ఏపీ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల ఆస్తి నిర్వహణ సంస్థ లిమిటెడ్ సంస్థల గత ఐదేళ్ల వార్షిక నివేదికలు, సాధారణ కార్యకలాపాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సహచర పి.యు.సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల సాధించేవరకు పోరాటం ఆగదు మూడో రోజు భూ పోరాటం ఉధృతం



**రాయచోటి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట గ్రామం సర్వే నంబర్ 1183లో పేదల ఇళ్ల స్థలాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూ పోరాటం శుక్రవారం మూడవ రోజుకూ ఉధృతంగా కొనసాగింది. ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న పేదలతో కలిసి సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర మాట్లాడుతూ---పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలం కేటాయించే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదలు నివాస స్థలాల కోసం ఎన్నో సంవత్సరాలుగాఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వెంటనే అధికారులు స్పందించి, సర్వే నంబర్ 1183లో ఇళ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ భూ పోరాటంలో పెద్ద సంఖ్యలో పేదలు, మహిళలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదల సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కొమ్ము ఓబులేసు, ఆంజనేయులు, సూరి, మహిళా సంఘం కార్యకర్తలు స్వర్ణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ జనగణనకు సిబ్బంది సిద్ధం అమలాపురంలో శిక్షణ ప్రారంభం



**అమలాపురం ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** భారత ప్రభుత్వం చేపట్టనున్న డిజిటల్ జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అమలాపురం పురపాలక సంఘం కార్యాలయంలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. తేది 15 నుండి 17 వరకు మొదటి విడతగా నిర్వహిస్తున్న ఈ శిక్షణను మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ప్రారంభించి, కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం అత్యంత కీలకమని, ప్రతి ఇంటి వివరాలు, అందులోని వసతుల సమాచారం ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన జరుగనున్నందున సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ బి.వి.ఎస్.సి. పోలిశెట్టి, ఎమ్.ఎస్.ఎన్.ఎస్. సాయి శ్రీనివాస్, జి. రవి శ్రీనివాస్ లు ఎన్యూమరేటర్లు (వార్డు కార్యదర్శులు), సూపర్‌వైజర్లు (మున్సిపల్ సిబ్బంది)కు గృహాల లెక్కింపు, వసతుల నమోదు, స్వీయ గణన విధానం వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించారు. ఇకపోతే, ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)కు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, పట్టణ ప్రజలు ఆన్లైన్ ద్వారా తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీవో బి.రాణి సంయుక్త, మున్సిపల్ మేనేజర్ డి.ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ఢిల్లీ బజార్ షాపులో చోరీ

**ఆళ్లగడ్డ (ప్రతినిధి) ప్రజాజ్యోతి న్యూస్ మార్చి.17** ఆళ్లగడ్డ టీభి రోడ్ లో ఉన్న ఢిల్లీ బజార్ షాప్ లో రాత్రి 9 గంటలకు దుకాణంలో చోరీ జరిగినట్లు ఆ షాపు యజమాని తెలిపారు అలాగే షాపులో అమర్చిన సిసి టీవీ రికార్డులో ఆ దొంగల ముఖాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు కాగా తాము పోలీసువారికి కంప్లైంట్ ఇవ్వకముందుకే షాపులో మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తి తిరిగి ఇస్తే ఎలాంటి కేసు నమోదు చేయమని షాప్ యజమాని వారికి తెలిపారు

## వేసవి దృష్ట్యా పశువుల కొరకు పశువులకు నీటి తొట్టెలు

**- పరిశీలించిన మండల పశువర్ధన శాఖ ఏ.డి రఘునాథ్**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** వేసవి దృష్ట్యా పశువులకు నీటి కొరత లేకుండా ప్రత్యేక నీటి కుంటలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పశు వర్ధన శాఖ ఏ.డి రఘునాథ్ అన్నారు. పొందూరు మండలం లో జరుగుతున్న నీటి కుంటల నిర్మాణాలను ఆయన శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ మేరకు 31 ప్రతిపాదనలు మేరకు 7 నీటి కుంటల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని సిబ్బందితో శుభ్రపరిచి నీటిని నింపారు. తండ్యాంలో 3,బాణం లో 2, దల్లిపేటలో 1, తోలాపిలో 1 పూర్తి అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువులకు నీరు అందుబాటు లో ఉండదు కాబట్టి ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నీటి కుంటలు పశువులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. 31 గ్రామాల్లో ప్రతిపాదించిన ఈ నీటి కుంటల నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఏపీఓ పైల శ్రీనివాస్ రావు కు ,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ను కోరారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రగతి బాటలో పల్లెలు... ఎమ్మెల్యే వసంత....!!!





**జి.కొండూరు :( ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే వసంత పల్లెపండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లి గ్రామంలో రూ.92 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులను, డ్రెయిన్లను, గోకులం షెడ్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అలాగే , కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి బాట పట్టాయని, పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంద న్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. మైలవరం నియోజకవర్గంలో పల్లెపండుగ కింద సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.32.92 కోట్లు కేటాయించామన్నారు. పల్లెపండుగ కింద కేటాయించిన నిధులు పూర్తిగా సద్వినియోగ పరచి గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు.ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కొత్తూరు తాడేపల్లిలో శివారు వేమవరంలో రూ.51.90 లక్షలతో 566 మీటర్ల పొడవుగా సీసీ రోడ్లు, 967 మీటర్ల పొడవునా డ్రెయిన్లు, కొత్తూరు తాడేపల్లిలో రూ.24 లక్షలతో 340 మీటర్ల సీసీ రోడ్లు, 275 మీటర్ల డ్రెయిన్లు, కొత్తూరులో రూ.16 లక్షలతో 125 మీటర్ల సీసీ రోడ్లు, 219 మీటర్ల పొడవునా డ్రెయిన్లను నిర్మించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మో హనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యాకేంద్రాల ఏర్పాటు




**గోపవరం ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** లిట్రసి ఇండియాట్రస్ట్, చెన్నై ఆర్థిక సహాయంతో వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటుచేసి చదువు రానివారికి రాత్రిపూట బడుల ద్వారా విద్యను అందించడం కోసం మద్రే ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవాసంస్థవారు బద్వేల్ ప్రాంతంలో సేవలందిస్తున్నారు.2024 సంవత్సరంలో మద్రే ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గత ఏడాది కలసపాడు,బద్వేల్ మండలంలో పది గ్రామాలలో ఈ విద్యకేంద్రాలు ఏర్పాటు చేసి విద్యను అందించారు.ఈ ఏడాది బద్వేల్ మండలంలో నందిపల్లి,కొత్తచెరువు,వీరబల్లె,ఫాదర్ వాండర్వాక్ నగర్, బి మఠం మండలంలో ఎన్ గొల్లపల్లె గ్రామాలలో విద్యకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మద్రే ఫౌండేషన్ అధినేత మరియు వయోజన విద్యాకేంద్రం పీఓ డాక్టర్ సుందరం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ సెయింట్ పాల్ సియస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ డా.. జి.మధుకర్ రాజ్ పాల్గొన్నారు.అలాగే విద్యాబోధనకు అవసరమైన పరికరాలు.పుస్తకాలు, పలకలు, బ్లాక్ బోర్డు తదితర వస్తువులను ఉచితంగా విద్యావాలెంటీలకు అందజేశారు.ఈ కార్యక్రంలో మద్రే ఫౌండేషన్ సిబ్బంది మరియు విద్యా వాలంటరీలు జింకా శాంతమ్మ,చందన,మాధవి, సౌందర్య,రెడ్డియ్య,గుర్రమ్మ,లక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** బద్వేలు పట్టణం, సత్య టౌన్‌షిప్‌లోని ఒక ప్లాటుకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి, ఆక్రమణకు పాల్పడిన కేసులో ఇద్దరు ప్రధాన నిందితులను బద్వేలు అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిర్యాదుదారుడు చెరుకూరి శ్రీహరి విదేశాల్లో (మలేషియా) ఉండటాన్ని గమనించిన కలసపాడు మండలం శంఖవరం గ్రామానికి చెందిన బొగ్గవరపు ఓబులేషు అతని కుటుంబంతో ఉన్న పరిచయాన్ని ఉపయోగించుకుని తిరుపతిలోని శ్రీహరి అక్క నివాసం నుండి ప్లాట్ నెం. 422 (సత్య టౌన్‌షిప్, బద్వేల్) కు సంబంధించిన అసలు పత్రాలను దొంగిలించాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన పగిడి బాలరాజు మరియు ఇంకా కొంత మంది కలిసి, చనిపోయిన శ్రీహరి తండ్రి సంతకాన్ని ఫోర్జరీ చేసి 2017 నాటి నకిలీ సేల్ అగ్రిమెంట్లు సృష్టించారు. తద్వారా ఆస్తిని అక్రమంగా విక్రయించి రూ. 12 లక్షలు పొంది నిందితులు పంచుకున్నారు. నిందితులు స్థలంలో ఉన్న బేస్‌మెంట్‌ను కూడా ధ్వంసం చేసి అక్రమంగా ప్రవేశించారు. వీరిని 17.04.2026 తేదీన అబ్బుషాహెబ్ పేట క్రాస్ రోడ్ వద్ద నిందితులను బద్వేల్ అర్బన్ ఎస్.ఐ. ఎ.ఎ.చీ. చిరంజీవి మరియు సిబ్బంది, పై ముద్దాయిలను అరెస్ట్ చేసి బద్వేలు కోర్టులో హాజరు పరుచగా , నిందితులకి రిమాండ్ విధించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# పాండ్యాలో ఆ లక్షణాలు లేవు.. హిట్‌మ్యాన్‌కే మళ్లీ కెప్టెన్సీ ఇవ్వాలి..!



ప్రతి సీజన్‌లో పంజా విసిరే ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లుగా తేలిపోతోంది. పంతొమ్మిదో ఎడిషన్‌ను విజయంతో ఆరంభించినా వరసగా మూడు ఓటములతో ముంబై వెనకబడింది. సొంత మైదానమైన వాంఖడేలోనూ ముంబై పాచిక పారలేదు. లీగ్ దశలో తడబాటులో ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతున్న వేళ కెప్టెన్సీ మార్పు అనివార్యమని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అంటున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్ మళ్లీ మునపటి జోరందుకోవాలంటే రోహిత్ శర్మకు తిరిగి సారథ్యం అప్పగించాలని తివారీ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ హవానే వేరు. ఏకంగా ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబై ఈమధ్య కాలంలో తడబడుతోంది. టీ20 సారథిగా మెప్పించిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆ జట్టు పేలవమైన ఆటతో నిరాశపరుస్తోంది. పంతొమ్మిదో సీజన్‌లో ఈ మేటి జట్టు ఒకేఒక విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో ఆమడ దూరంలో ఉంది. వాంఖడేలో పంజాబ్ కింగ్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో హార్దిక్ పాండ్యా బృందం ఓటమిని అభిమానులే కాదు ఫ్రాంచైజీ జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ మార్పుతోనే ముంబై మళ్లీ విజయాల తోవ తొక్కుతుందని మనోజ్ తివారీ అంటున్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడిన తివారీ.. మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేయాలని సూచించాడు. 'యాజమా న్యం ఎక్కడి నుంచి వస్తుంది? ప్రతి ఒక్కరు తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీరు ఎలా ఆడుతున్నారు? అనేది గమనించాలి. ఈ ఒక్క ఏడాది మీరు బాగా ఆడడం లేదంటే ఈ తప్పు ఈసారి జరిగిందని కాదు. మీ మూలాలను కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. 2015 నుంచి 2023 వరకూ రోహిత్ సారథ్యంలో ముంబై ఐదుసార్లు ట్రోఫీని ఒడిసిపట్టింది. ఒక కెప్టెన్సీ విషయానికొస్తే.. శ్రేయస్ అయ్యర్ అద్భుతం. అదే ముంబై నాయకుడు మాత్రం వ్యూహాలు పన్నడంలో చాలా బలహీనంగా కనిపిస్తున్నాడు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటంటే పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలి. మళ్లీ రోహిత్‌కే ముంబై పగ్గాలు అప్పగించాలి. ముంబై యాజమాన్యం రోహిత్‌ను సారథిగా తప్పించి అతడికి అన్యాయం చేసింది' అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు. అయితే.. 19వ సీజన్‌లో ముంబై వైఫల్యానికి బాధ్యత పాండ్యా ఒక్కడే కాదని జట్టు మొత్తం తీసుకుంటుందని హెడ్‌కోచ్ మహేల జయవర్ధనే అన్నాడు. దాంతో, పాండ్యాను ఇప్పటికిప్పుడు సారథిగా తప్పించడం లేదనే సంకేతాల్ని ఇచ్చాడు జయవర్ధనే.

## జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి

సీడీపీఓ జహారానా



**రామాపురం ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ప్యాకెట్లలో లభించే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పోషకాలు గల ఆహారం తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సీడీపీఓ జహారానా సూచించారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో "పోషిత్ భారత్ జంక్ ఫుడ్ రహిత సమాజం" పోషణ పథవాడా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముందుగా తయారు చేసి ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషకాహారాలు తీసుకోవాలన్నారు.పిల్లలలో మెదడు చురుకుదనం పెరగడంతో పాటు శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత రెడ్డి, రెడ్స్ ఎన్జీవో ప్రతినిధి శివ నాగేశ్వరమ్మ, చిట్లూరు పంచాయతీకి చెందిన అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## బైకును తప్పించబోయి... బోల్తా పడ్డ పెళ్లి ట్రాక్టర్

విచారిస్తున్న ఎస్ఐ రాజారెడ్డి




**చాగలమర్రి , ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల పరిధిలోని శెట్టివీడు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో సుమారు 15 మంది గాయపడ్డారు. వివరాల మేరకు గొడుగునూరు గ్రామస్తులు కడప జిల్లా దువ్వూరు మండలం నారాయణపల్లె గ్రామంలో జరుగుచున్న మళ్లీ పెళ్లి కార్యక్రమానికి ట్రాక్టర్లో సుమారు 30 మంది పైగా వెళుతుండగా ఎదురుగా వస్తున్న మోటార్ బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. రోడ్డుపైన ఆరబోసిన మొక్కజొన్న పంట విత్తనాలు ఉండడంతో ఒక పక్కనే రావాల్సిన పరిస్థితి నెలకొంది ఈ సంఘటన జరిగింది. దస్తగిరమ్మ, వలి, మస్తానమ్మ, కాలు విరగగా, బుజ్జి, మౌలాలి, రియాజ్, దస్తగిరి, లకు చెయ్యి విరిగింది. ఈ సంఘటనలో బైక్ పై వస్తున్న గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్యాలపాడు గ్రామానికి చెందిన ముహీద్ లకు గాయాలయ్యాయి. గాయపడిన వారంతా స్థానిక కేరళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాళ్లు చేతులు విరిగిన వారిని మెరుగైన వైద్యం కడపకు తరలించారు. ఎస్సై రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రనీ ఆకస్మిక తనకి చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యమ్ దుర్గారావు దొర



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలో కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ూ=ూ కార్నర్ ఏర్పాటు చేయాలని డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఐవీఘా దుర్గారావు దొర చూచించారు శుక్రవారం ఉదయం అయన కాట్రేనికోన మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని ఆకస్మిక తనిఖీ చేశారు పీహెచ్ సి ఓపి రిజస్టర్నీ తనిఖీ చేసి మరియు లేబ్ నీ మందులు పంపిణినీ పరిశీలించారు వైద్య సేవలు ఏవిధంగా జరుగుతున్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ పెరగాలని సూచించారు యన్ సి డి సి డి మరియు క్యాన్సర్ కేసులను గుర్తించుట గురించి అడిగి రిజిస్టర్ వెరిఫై చేశారు ఎజూజ వ్యాక్సిజన్ రిజిస్టర్ 14 సంవత్సరాల బాలికలు196 మందికి ఇచ్చిన వారినీ పరిశీలించారు ఆరోగ్య కేంద్రం ఆవరణలో కొత్తగా నిర్మిస్తున్న సెంట్రల్ ల్యాబ్ పరిశీలించి పనులు ఎంతవరకు జరిగాయని కాంట్రాక్టర్ బాబిని అడిగి తెలుసుకున్నారు 62 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సెంట్రల్ లాబ్ ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు ఆయన వెంట యమ్ లిఖిత మరియు కె శేషుబాబు మోహన్ తదితరులు ఉన్నారుద

## రగ్బీ ఆటల పోటీలో అంబతి గణేష్ ఎంపిక.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి రగ్బీ జాతీయ స్థాయిలో ఎంపిక .కర్నూలు లో వేదిక కాగ జరిగిన రాష్ట్ర స్థాయి పురుషులు మరియు మహిళల రగ్బీ ఆటల పోటీలో శ్రీకాకుళం జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకుంది . జట్టు లో కీలక పాత్ర పోసించిన మన పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి అంబతి గణేష్. 20-04-2026 నుండి 21-04-2026 వరకు బీహార్ రాష్ట్రం లో వేదికగా జరగబోతున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడాని. శ్రీకాకుళం జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బి. నారాయణ రావు కోచ్ కె.సీతు మరియు కళాశాల ప్రిన్సిపాల్ టి హేమ సుందరరావుమరియు సిబ్బంది అభినందించారు.

# జనగణన కార్యక్రమంలో తమ కుటుంబ వివరాలు ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు చేసి దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలి

- : జనగణనలో నమోదు చేసే వివరాలు ఎవరికి షేర్ చేయబడవు....అత్యంత గోప్యంగా నిర్వహించబడతాయి... ఇందులో ఎలాంటి అపోహలు వద్దు
- : స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- : స్వీయగణన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జనగణన ఆన్లైన్ నందు తమ వివరాలను నమోదు చేసి పలువురికి స్ఫూర్తినిచ్చిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురము, ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జనగణన కార్యక్రమంలో తమ వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, ఇందులో ఎలాంటి అపోహలు లేకుండా జనగణనలో నమోదుకు సహకరించాలని ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్వీయగణన ప్రక్రియలో భాగంగా నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జనగణన ఆన్లైన్ నందు తమ వివరాలను నమోదు చేసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పలువురికి స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనలో స్వీయ నమోదుచేసుకునే వారు ఆన్‌లైన్‌లో తమ వివరాలు అనే వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ లో ఐతే వారు హెచ్.ఎల్.ఓ (హౌస్ లిస్టింగ్ యాప్) యాప్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇది సులువైన ప్రక్రియ అని తెలిపారు. ఇలా ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం వల్ల సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సమయంలో మీ సమయం ఆదా అవుతుందనీ, మరియు సిబ్బంది త్వరగా గణనను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్వీయ నమోదు చేయాలన్నారు. మీరు ఇచ్చే ప్రాథమిక వివరాలు అత్యంత గోప్యంగా సురక్షితంగా ఉంటాయనీ, ఈ డేటాను ఇతరులకు షేర్ చేయడం జరగదనీ, ఇది కేవలం సెన్సస్ డిపార్ట్‌మెంట్ వద్ద మాత్రమే ఉంటుందనీ, సదరు సమాచారం భవిష్యత్తులో మనకు అవసరమయ్యే వసతులు, అవసరాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ప్రజలు నమోదు చేసే వారి సమాచారానికి, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలకు లేదా బెనిఫిట్స్‌కు ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి భయం లేదా అపోహలు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో సుమారు 10 లక్షల గృహాలు ఉన్నట్లు అంచనా. ఈ 15 రోజుల వ్యవధిలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి సంబంధిత వివరాలను స్వీయ నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం మన భవిష్యత్తు ప్రణాళికల కోసం ఈ గణన ఎంతో కీలకం, జన గణనలో పాల్గొందాం - సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులైదామని, తాను కూడా నేడు ఆన్లైన్ నందు తన వివరాలను నమోదు చేసానని, జిల్లాలోని అందరూ కూడా స్వీయ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వీయ గణన కోసం చేపట్టిన 15 రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 17వ తేదీన శుక్రవారం సచివాలయ సిబ్బంది, శాఖాధిపతుల కార్యాలయాల సిబ్బంది, జిల్లా కార్యాలయాల సిబ్బంది, మండల కార్యాలయాల సిబ్బంది తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు ప్రక్రియలకి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, సెన్సెస్ విభాగం డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్ రేవు, జూనియర్ అసిస్టెంట్ షఫీ, మాస్టర్ ట్రైనర్లు కిరణ్, జిఎల్ఎన్.ప్రసాద్, ఆపరేటర్ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి

-మరణించిన జర్నలిస్టులు కాలువ రమణ ఆంధ్రజ్యోతి రవికుమార్ కుటుంబాలకు సహాయం చేస్తాం.

-వర్కింగ్ జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ రవికాంత్ రమణ మచ్చా రామలింగారెడ్డి.


అనంత జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**ఏప్రిల్ 17 అనంతపురం ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా ప్రమాదకరమని జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం నందు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి సమాచార శాఖ ఏడి బాలకొండయ్య సీనియర్ జర్నలిస్టులు ఆజాద్ మారుతి షేక్ బికారి కుళాయి స్వామి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నామని అందుకే కార్యక్రమాలు నిర్వహించామని ఐ క్లినిక్ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి రవికుమార్ సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఉద్యోగము ఇంటి పట్టా ఇల్లు ఆర్థిక సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాలు ఆంధ్ర జ్యోతి రవికుమార్ కాలువ రమణ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరపున కావాల్సిన సహకారం ఇవ్వడం జరుగుతుందని పరిశీలించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు ఎప్పుడూ జిల్లా యంత్రాంగం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని జర్నలిస్టులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు ఇటువంటి కార్యక్రమం జర్నలిస్టులకు నిర్వహించడం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయమని అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వచ్చే వారం పరీక్షలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని రవికాంత్ రమణ అన్నారు సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను రవికాంత్ రమణాను జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ జర్నలిస్టులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ ఫోటోగ్రాఫర్ మారుతి మల్లికార్జున రాము బాలు వేణుగోపాల్ శ్రీనివాస్ రెడ్డి సాయి మురళి ప్రకాష్ కృష్ణబాబు శ్రీనివాసులు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నారా లోకేష్ భవిష్యత్తు నాయకుడు

: గడ్డం రామకృష్ణ రెడ్డి



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 17 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ 44 వసంతాల నిండిన సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నూతన కార్యవర్గంలో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ నూతన ఉత్తేజంతో ముందుకు పోతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తాత(ఎన్టీఆర్ ) కు తగ్గ మనవడిగా, తండ్రి కి తగిన కొడుకుగా నారా లోకేష్ ఇప్పటికే సమర్థుడైన నాయకుడిగా ప్రజల్లో పేరొందారనీ, భవిష్యత్ ముఖ్యమంత్రి అనీ ప్రజల్లో ఉందనీ ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణ రెడ్డి సంతోషం వెలిబుచ్చారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకూ, ముఖ్యంగా సామాజిక న్యాయానికి ప్రాదాన్యతనిస్తూ ప్రకటించిన నూతన కార్యవర్గంలో పార్టీ అత్యున్నత పోలీట్ బ్యూరో సభ్యులుగా ఎంపికైన మా మంత్రివర్యులు, బనగానపల్లె ప్రజా బంధు బీసీ జనార్దన్ రెడ్డి గారికి ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు. బీసీ జనార్దన్ రెడ్డి నాయకత్వంలో నంద్యాల జిల్లాలో రాబోయే ఏ ఎన్నికల్లో అయినా తెలుగుదేశం పార్టీ నూటికి నూరు శాతం సక్సెస్ అవుతుందని ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో నంద్యాల జిల్లాకు పెద్దపీట వేయడం సంతోషించదగ్గ పరిణామం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ఎంపీ యువ మహిళా నాయకురాలు బైరెడ్డి శబరి గారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా బీసీ నాయకుడు డోన్ కు చెందిన వలసల రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక అవడం పట్ల గడ్డం రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. పదవులు పొందిన నాయకులంతా మరింత కష్టపడి తెలుగుదేశం పార్టీని జాతీయ స్థాయిలో వ్యాప్తి చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కమిటీలో పదవి లభించిన ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో ఏ మూలన తెలుగోడు ఇబ్బందుల్లో ఉన్న ఆదుకునే శక్తి కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పను ఉన్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఎరుసు అప్పారావు, ఎరుసు అమ్మాయి అమ్మ, ట్రస్టు ద్వారా స్మశాన వాటిక అభివృద్ధి పనులు



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి ఏప్రిల్ 17** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న స్మశాన వాటికను టిడిపి నాయకుడు ఎరుసు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశుభ్రం చేయించారు ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఎరుసు అప్పారావు, ఎరుసు అమ్మాయమ్మల, పేరుట ట్రస్ట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఈ ట్రస్ట్ ద్వారా స్మశాన వాటిక స్థలంలో జెసిబి సహకారంతో స్థలాన్ని చదును చేయించినట్లు తెలిపారు గ్రామంలో ఏ అభివృద్ధి పనులైన తన ట్రస్టు ద్వారా చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## గిరిజనుల సమస్యలపై ఫోకస్...



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 17** మెలియాపుట్టిలో ప్రత్యేక గిరిజన సమస్యలపై పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహించారు. గత ప్రభుత్వంలో లేని విధంగా ఇప్పుడు నేరుగా సమస్యలు వినిపించే అవకాశం కల్పించారు. ఐటిడిఏ పీవో స్వప్నిల్ పవార్ , ఆర్డీవో కృష్ణమూర్తి హాజరై వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు. ఈ కార్యక్రమంలో కోసమాల పిఏసిఎస్ అధ్యక్షుడు సలనా మోహన్ రావు, పాతపట్నం ఏఎంసి చైర్మన్, ప్రతినిధి బైరసింగ్ దినకర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకట్రావు మెలియాపుట్టి యువత అధ్యక్షులు బసవ పరమేశ్ రెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున గిరిజనులు తన సమస్యలను వినిపించారు.

## చెరువును పరిశీలిస్తున్న అధికారులు




**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్17** చెన్నూరు మండలంలోని జలధార జలహారతి సంబంధించి జిల్లా కలెక్టర్, డ్రామా పిడి ఆదేశాల మేరకు చిన్న మాస్ పల్లె, రుద్ర భారతి పేట, గుర్రంపాడు చెరువులను ఎంపీడీవో బి కిరణ్ మోహన్ రావు, మైనర్ ఇరిగేషన్ ఏఈ ఎస్ ఏ కె జిల్లాని మరియు ఏపీవో శైలజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మరియు డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాటికట్ల వెంకటసుబ్బారెడ్డి, నేటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు పరిశీలించడమైనది. సదరు చెరువుల గురించి కొన్ని పనులను గుర్తించడం అయినది ఆయన అన్నారు

## మైలవరంలో ఘోర అగ్నిప్రమాదం


పూర్తిగా దగ్ధమైన గడ్డివాము

బాధలో మహేష్ కుటుంబం



**ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండల పరిధిలో గుర్రప్ప స్వామి గుడికి వెళ్లే దారిలో, సాయిబాబా గుడి వెనుక భాగంలో ఉన్న గడ్డివాము వద్ద సోమవారం తీవ్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎండ తీవ్రత, పొడి వాతావరణం కారణంగా మంటలు మరింత వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే గడ్డి వాము మొత్తం అగ్నికి ఆహుతై పూర్తిగా కాలిపోయింది. దీంతో బాధిత కుటుంబానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ గడ్డివాము మహేష్ అనే యువకుడికి చెందినదిగా సమాచారం. కొద్ది నెలల క్రితమే పశువుల మేత కోసం గడ్డివాము ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదంతో ఉపాధి మార్గం కోల్పోయి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి కూడబెట్టిన సంపాదనతో గడ్డివాము వేసుకున్నామని, ఒక్క ఘటనతో అన్నీ కోల్పోయామని మహేష్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణ ఆర్థిక సహాయం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ఈ ఘటనపై స్థానికులు కూడా విచారం వ్యక్తం చేస్తూ, వేసవి కాలంలో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్రేజీ కాంబోలో రాబోతున్న 'ఉడ్తా తీర్'



బాలీవుడ్ వెండితెరపై ఓ సరికొత్త కలయిక ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. విలక్షణ నటుడు ఆయుష్మాన్ ఖురానా,యంగ్ సెన్సేషన్ సారా అలీఖాన్ జంటగా నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఉడ్తా తీర్'. ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. సాధారణంగా గూఢచారి సినిమాలు అంటే యాక్షన్, సీరియస్ డ్రామాతో నిండి ఉంటాయి. కానీ, 'ఉడ్తా తీర్' ఆ గూఢచారి ప్రపంచాన్ని పూర్తిగా వినోదాత్మకంగా, తలకిందులు చేసేలా చూపిస్తూ ఒక స్పై యాక్షన్ కామెడీగా రాబోతోంది. ఆయుష్మాన్ ఖురానా తనదైన శైలిలో చేసే కామెడీ అడ్వెంచర్లు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయట. ప్రముఖ రచయిత ఆకాష్ ఎ కౌశిక్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. విభిన్నమైన కథాంశంతో ఆయన ఈ కథను సిద్ధం చేశారని సమాచారం. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్, అదర్ పూనావాలా, గునీత్ మోంగా కపూర్ వంటి హేమాహేమీలు ఈ ప్రాజెక్ట్ కోసం చేతులు కలిపారు. వినోదానికి ప్రాధాన్యతనిస్తూనే, ఒక సాహసోపేతమైన ప్రయాణంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పనులను శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను సెప్టెంబర్ 11, 2026న థియేటర్లలో విడుదల కాబోతున్నట్లు మూవీ మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఆయుష్మాన్ మార్క్ కామెడీకి సారా అలీఖాన్ గ్లామర్ తోడైతే బాక్సాఫీస్ వద్ద వినోదాల పంట పండటం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు.



# నటసింహంతో డింపుల్ సెల్ఫీ..

## సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఫొటోలు


నటసింహం నందమూరి బాలకృష్ణ, యువ నటి డింపుల్ హయాతి కలిసి చేసిన సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గుంటూరులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమం కోసం వీరిద్దరూ కలిసి ప్రయాణించడమే కాకుండా, అక్కడ దిగిన ఫొటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గుంటూరులోని లక్ష్మీపురంలో ఒక ప్రముఖ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవానికి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయనతో పాటు డింపుల్ హయాతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిద్దరూ హైదరాబాద్ నుంచి గుంటూరుకు ఒకే ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ఈ ప్రయాణ సమయంలో డింపుల్ హయాతి తన ఫోన్‌లో సెల్ఫీ తీయగా.. పక్కనే ఉన్న బాలయ్య చిన్న పిల్లాడిలా రకరకాల క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ అల్లరి చేశారు. సాధారణంగా గంభీరంగా కనిపించే బాలయ్య, ఇంత సరదాగా ఉండటాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం బాలయ్య గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'చీదీఖ 111' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో డింపుల్ హయాతి రెండో హీరోయిన్‌గా నటిస్తోందని ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. తాజాగా వీరిద్దరూ కలిసి ఒకే ఈవెంట్‌లో కనిపించడంతో, ఈ రూమర్లు నిజమేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 'లెనిన్' పది రోజుల్లో మొత్తం క్లోజ్

అఖిల్ అక్కినేని ప్రస్తుతం 'లెనిన్' చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుండగా, మురళీ కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. జూన్ 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ చాలా రోజుల క్రితమే ప్రకటించారు. ఇక తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించిన ఒక అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సంబంధించిన మరో పది రోజుల షూటింగ్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో మూడు రోజులు టాకీ పార్ట్ కోసం, మిగతా రోజుల్లో రెండు పాటలను చిత్రీకరించబోతున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం డబ్బింగ్ పనులు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ప్రణాళికలను బట్టి చూస్తే, ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులు మే నెలలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దాంతో ఈ మూవీ బృందం ఈ చిత్రాన్ని చెప్పిన సమయానికి కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్ ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నాడు.



# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్.. ఆ రోజు కోసం ఎదురు చూపులు..




టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# ఆ హీరోతో నటించానని ఊరంతా చెప్పాను..



తన అద్భుతమైన నటనతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న సత్యదేవ్ తాజాగా 'రావు బహదూర్' చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల నిమిత్తం ఇటీవల మీడియాతో ఇంటరాక్ట్ అయిన ఆయన తన కెరీర్ ప్రారంభ దశలో జరిగిన ఓ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. సత్యదేవ్ మాట్లాడుతూ? "నేను నటుడిగా కెరీర్ ప్రారంభించిన కొత్తలో మహేష్ బాబు హీరోగా నటించిన ఓ సినిమాలో చిన్న పాత్ర చేశాను. అది చిన్న పాత్ర అయినా కూడా మహేష్ బాబు గారి భుజం మీద చేయి వేసుకొని ఒక చిన్న డైలాగ్ కూడా చెప్పాను. అంత పెద్ద నటుడితో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది. ఆ ఆనందాన్ని ఆపుకోలేక ఊరంతా తిరిగి మహేష్‌తో సినిమా చేశానని అందరికీ చెప్పుకున్నాను. ఇక సినిమా విడుదలైన తర్వాత థియేటర్‌కు వెళ్లి చూస్తే అందులో నా పాత్ర కనిపించలేదు. ఎడిటింగ్‌లో నా సన్నివేశాలను తీసేశారని తెలిసి కాస్త బాధపడ్డాను" అని సత్యదేవ్ వెల్లడించారు. ఇక ప్రస్తుతం సత్యదేవ్ నటిస్తున్న 'రావు బహదూర్' చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఉఓః ఎంటర్‌టైన్‌మెంట్, ం+ూ మూవీస్, శ్రీచక్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మలయాళ చిత్రాలతో గుర్తింపు సంపాదించుకున్న దీపా థామస్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది. ఈ మూవీ ద్వారా ఆమె తెలుగు తెరకు పరిచయం కానుంది.

# 'తిమ్మరాజుపల్లి టీవీ' విషయంలో కిరణ్ అబ్బవరం ఎందుకు ఆ తప్పు చేసాడు

అంతా కొత్తవాళ్లతో నటుడు కిరణ్ అబ్బవరం 'తిమ్మరాజుపల్లి టీవీ' అనే సినిమాను నిర్మించిన విషయం మనందరికీ తెలిసిందే. ఇందులో సాయి తేజ హీరోగా నటించగా, వేద జలంధర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల చేసిన ప్రచార చిత్రాలు అన్నీ అద్భుతంగా ఉండడంతో ప్రస్తుతం ఈ మూవీపై భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. గత కొంతకాలంగా ఏదైనా సినిమాపై మంచి అంచనాలు ఏర్పడితే, ఆ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలను చిత్ర విడుదలకు ముందు రోజు పెద్ద ఎత్తున ప్రదర్శించడం ఆనవాయితీగా మారింది. దాంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనడంతో, ఈ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలను కూడా ఈరోజు సాయంత్రం నుంచి పెద్ద ఎత్తున ప్రదర్శిస్తారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పటివరకు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోవడంతో, ఈ మూవీకి సంబంధించిన ప్రీమియర్ షోలు లేనట్టేనని స్పష్టమైంది. దీనిపై కొంతమంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కిరణ్ అబ్బవరం ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లను అద్భుతమైన రీతిలో నిర్వహించి సినిమాను జనాల వరకు తీసుకువెళ్లాడు. ఒకవేళ నిజంగానే సినిమాలో మంచి కంటెంట్ ఉండి ఉంటే, ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోలను ప్రదర్శించాల్సిందని, దాని ద్వారా మంచి టాక్ వస్తే అదిరిపోయే రేంజ్ ఓపెనింగ్స్ వచ్చేవని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, రేపు ఈ చిత్రానికి గనుక మంచి టాక్ వస్తే, ఈ మూవీ భారీ కలెక్షన్లను అందుకునే అవకాశాలు చాలావరకు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,